


epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com


సంపుటి : 18 సంచిక : 385 | 01-04-2026 బుధవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ Published from Nalgonda, circulated throughout Telangana state | పేజీలు : 12 వెల : రూ.1.00

## శ్రీశైలంలో అక్రమంగా
# విద్యుత్ ఉత్పత్తి

**నిబంధనలు ఉల్లంఘిస్తున్న ఎపి ప్రభుత్వం**
**మండిపడ్డ మంత్రి జూపల్లి కృష్ణారావు**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్రీశైలం నుంచి అక్రమంగా విద్యుత్ ఉత్పత్తి చేస్తోందంటూ మంత్రి జూపల్లి కృష్ణారావు సంచలన వ్యాఖ్యలు చేశారు. దీంతో వేసవి నీటికి కటకట ఏర్పడే ప్రమాదం ఉందన్నారు. శ్రీశైలం ప్రాజెక్టులో పవర్ జెనరేషన్ చేయొద్దని నిబంధన ఉందని.. ట్రయిల్స్ చేయొద్దని జీవో కూడా ఉందని అన్నారు. తాగునీటి కోసం మాత్రమే వినియోగించాలని సమైక్య రాష్ట్రంలో ఇచ్చిన జీవో స్పష్టంగా ఉందని మంత్రి జూపల్లి అన్నారు.

వార్త 2లో








## హైదరాబాద్‌లో జయలలిత ఇల్లు సీజ్

తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి, దివంగత జయలలితకు చెందిన ఇల్లు సీజ్ చేశారు. ఇంటిపన్ను బకాయిలు చెల్లించకపోవడంతో ఈ చర్య తీసుకున్నారు. హైదరాబాద్‌లో ఉన్న ఆమె ఇంటిని జీహెచ్ఎంసీ అధికారులు సోమవారం సీజ్ చేశారు. శ్రీనగర్ కాలనీలో ఉన్న ఆమె ఇంటికి సంబంధించిన ఆస్తి పన్ను బకాయిలు చెల్లించకపోవడంతో అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు. జీహెచ్ఎంసీ అధికారులు ఫిబ్రవరిలోనే ఆస్తిపన్ను బకాయిలపై నోటీసులు జారీ చేశారు.

వార్త 2లో



## ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి సీఐడీ నోటీసులు

బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి సీఐడీ నోటీసులు పంపింది. జనవరి 29వ తేదీన సమ్మక్క సారక్క జాతర దగ్గర జరిగిన గొడవలో కరీంనగర్ కమిషనర్?పై వివాదాస్పద వ్యాఖ్యలు చేశాడని పోలీసులు కేసు నమోదు చేశారు.

వార్త 2లో



## హర్మూజ్‌పై ఇరాన్ పట్టు బిగింపు

చమురు రవాణాలో ప్రపంచానికి అత్యంత కీలకమైన హర్మూజ్ జలసంధిపై ఇరాన్ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మార్గంలో ప్రయాణించే నౌకలపై టోల్ వసూలు చేయడానికి ఆ దేశ పార్లమెంట్ భద్రతా కమిటీ ఆమోదం తెలిపింది. హర్మూజ్ మేనేజ్‌మెంట్ ప్రణాళికకు గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంతో, ఇకపై ఈ జలసంధి గుండా వెళ్లే చమురు ట్యాంకర్ల నుంచి భారీ మొత్తంలో రుసుము వసూలు చేయనున్నారు.

వార్త 2లో

## అసెంబ్లీలో సమస్యలు చర్చకు
# రాకుండా చేశారు

**కేరళ ప్రచారం కోసం 30నే అసెంబ్లీ వాయిదా**
**కాళేశ్వరంపై కేంద్రమంత్రి వ్యాఖ్యలు సరికావు**
**మీడియా సమావేశంలో బిఆర్ఎస్ నేత హరీష్ రావు**



వార్త 2లో

ప్రజా సమస్యలు చర్చకు రాకుండా వివిధ కారణాలతో అసెంబ్లీ సమయాన్ని వృధా చేశారని మాజీ మంత్రి, హరీష్ రావు అన్నారు. అసెంబ్లీని ఇష్టం వచ్చినట్లు నడిపారని.. అసెంబ్లీలో టీ బ్రేక్ అని చెప్పి, ముఖ్యమంత్రి ఢిల్లీ నుండి వస్తున్నాడని ఒకరోజు, కేరళ నుండి వస్తున్నాడని ఒకరోజు.. నాలుగు గంటలు వృధా చేశారన్నారని ఆరోపించారు.

## అసోంలో మహిళలకు
# మూడువేల తాయిలం

**31 హామీలతో బిజెపి మేనిఫెస్టో విడుదల**

త్వరలో ఎన్నికలు జరగనున్న అస్సాంలో మంగళవారం బిజెపి సంకల్ప పాత్ర పేరుతో 31 హామీలతో మేనిఫెస్టోను విడుదల చేసింది. ఈ హామీల్లో కీలకంగా ఉమ్మడి పౌరస్మృతి (యుసిసి), మహిళలకు అరుణోదరు పథకం కింద నెలకు మూడువేల రూపాయల్ని నేరుగా తమ బ్యాంకు అకౌంట్లలో జమ చేయడం వంటివి ఉన్నాయి. మేనిఫెస్టో విడుదల సందర్భంగా ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ మాట్లాడుతూ.. 'అస్సాంని ప్రకాశవంతమైన రాష్ట్రంగా తీర్చిదిద్దడమే బిజెపి లక్ష్యంగా పెట్టుకుంది' అని ఆయన అన్నారు.

వార్త 2లో






## 2వ తేదీన శ్రీ హనుమాన్ జయంతి

ఏప్రిల్ 2వ తేదీన శ్రీ హనుమాన్ జయంతిని పురస్కరించుకుని హైదరాబాద్ నగరంలో అత్యంత వైభవంగా 'వీర హనుమాన్ విజయ యాత్ర' నిర్వహించేందుకు ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో గత 22 ఏళ్లుగా కొనసాగుతున్న ఈ భారీ శోభాయాత్ర.. ఈ ఏడాది కూడా కర్మన్ ఘాట్ నుండి ప్రారంభమై గౌలిగూడ రామ్ మందిరం చేరుకుంటుంది. అక్కడి నుండి సికింద్రాబాద్ లోని తాడ్‌బండ్ హనుమాన్ దేవాలయం వరకు ఈ యాత్ర సాగనుంది. ఈ భారీ యాత్రను పురస్కరించుకుని వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.

వార్త 2లో

## ఆస్పత్రి నుంచి సోనియా డిశ్చార్జ్

న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి

కాంగ్రెస్ సీనియర్ నేత సోనియాగాంధీ ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. ఇటీవల అస్వస్థతకు గురయ్యారు. వాతావరణ మార్పుల వల్ల ఆమె పొట్ట, మూత్రనాళ ఇన్ఫెక్షన్‌కు గురవ్వడంతో చికిత్స కోసం కుటుంబ సభ్యులు సర్ గంగా రామ్ ఆసుపత్రిలో చేర్పించారు. ఆరోగ్యం మెరుపడిన తర్వాత మంగళవారం ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. ఆమె తదుపరి చికిత్స ఇంటివద్దే కొనసాగుతుందని ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి. మార్చి 24న చికిత్స కోసం సోనియాగాంధీ ఆసుపత్రిలో చేరారు. ఆమెకు డాక్టర్ డి.ఎస్.రాణా, డాక్టర్ ఎస్. నంది, డాక్టర్ అరూప్ బసుల బృందం పర్యవేక్షణలో చికిత్సనందించడం జరిగింది. ఇన్ఫెక్షన్ తగ్గించడానికి ఆమెకు యాంటీబయోటిక్స్ అందించారు. చికిత్సకు స్పందించి ఆమె కోలుకున్నారు. మంగళవారం డిశ్చార్జ్ అయ్యారు. ఆమె తదుపరి చికిత్స ఇంటివద్దే కొనసాగుతుంది అని ఆసుపత్రి ఛైర్మన్ డాక్టర్ అజరు స్వరూప్ వెల్లడించారు.



## ఇప్పపూవు సారాకు
# వేల ఏళ్ల చరిత్ర

**దీనిపై మాట్లాడితే దుష్ప్రచారమా?**
**మీడియా సమావేశంలో ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి**

తను ఇప్పపూవు సారా గురించి చెబితే తనపై కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి ఆరోపించారు. కల్తీసారా తాగకండి అంటే తనను బద్నాం చేస్తారా అంటూ ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయ నాయకులకు ప్రైవసీ అనేది లేకుండా పోయిందంటూ ఆవేదన వ్యక్తం చేశారు.

వార్త 2లో





## 31వ రోజుకు చేరుకున్న ఇరాన్ యుద్ధం

వార్త 2లో

# శ్రీశైలంలో అక్రమంగా విద్యుత్ ఉత్పత్తి

## నిబంధనలు ఉల్లంఘిస్తున్న ఏపి ప్రభుత్వం

## మండిపడ్డ మంత్రి జూపల్లి కృష్ణారావు

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్రీశైలం నుంచి అక్రమంగా విద్యుత్ ఉత్పత్తి చేస్తోందంటూ మంత్రి జూపల్లి కృష్ణారావు సంచలన వ్యాఖ్యలు చేశారు. దీంతో వేసివి నీటికి కటకట ఏర్పడే ప్రమాదం ఉందన్నారు. శ్రీశైలం ప్రాజెక్టులో పవర్ జెనరేషన్ చేయొద్దని నిబంధన ఉందని.. ట్రయిల్స్ చేయొద్దని జీవో కూడా ఉందని అన్నారు. తాగునీటి కోసం మాత్రమే వినియోగించాలని సమైక్య రాష్ట్రంలో ఇచ్చిన జీవో స్పష్టంగా ఉందని మంత్రి జూపల్లి అన్నారు. తెలంగాణ హైకోర్టులో గతంలో పిల్ ఫైల్ కూడా చేశామని..జస్టిస్ పినాకి గోష్ ఇచ్చిన తీర్పు కూడా ఉందని అన్నారు. కరెంటు ఉత్పత్తి చెయ్యడానికి వీలు లేదని అన్నారు. దొంగతనంగా కరెంటు తీసుకోవాల్సిన ఖర్మ ఏపీకి ఎందుకని అన్నారు మంత్రి జూపల్లి. ధర్నా చేస్తామని చెప్పడంతో ఏపీ ప్రభుత్వం పంపింగ్ ఉపసంహరణ చేసుకుందని అన్నారు. పాలమూరు రైతాంగం, ప్రజలకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని స్పష్టం చేశారు. వాటర్ అలకేషన్ అంశం కోర్ట్ లో పెండింగ్ లో ఉందని... 69 శాతం తెలంగాణకు 31 శాతం ఆంధ్రకు వాటా రావాల్సి ఉందని అన్నారు. ప్రభుత్వం మన రాష్ట్ర హక్కును కాపాడుతుందని.. అక్రమంగా నీటిని తరలిస్తే ప్రజల పక్షాన కాంగ్రెస్ పోరాటం చేస్తోందని అన్నారు. మంత్రి జూపల్లి వ్యాఖ్యలతో ఏపీ తెలంగాణ మధ్య నీటి వివాదం మరోసారి తెరపైకి వచ్చింది.

## ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి సీఐడీ నోటీసులు

### 4వ తేదీన విచారణకు హాజరు కావాలని ఆదేశాలు

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి సీఐడీ నోటీసులు పంపింది. జనవరి 29వ తేదీన సమ్మక్క సారక్క జాతర దగ్గర జరిగిన గొడవలో కరీంనగర్ కమిషనర్?పై వివాదాస్పద వ్యాఖ్యలు చేశాడని పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసును సీఐడీకి అప్పగించడంతో ఏప్రిల్ 4వ తేదీన హైదరాబాద్ నగరంలో ఉన్న సీఐడీ కార్యాలయంలో విచారణకు హాజరు కావాలని అధికారులు నోటీసులు జారీ చేశారు. విచారణకు హాజరు కావాలని నోటీసులు ఇచ్చారు. హుజురాబాద్ పోలీస్ స్టేషన్ కేసు నంబర్ 30/2026 నమోదైంది. సమ్మక్క సారక్క జాతర సమయంలో రోడ్డుపై బైఠాయించి ట్రాఫిక్‌కు ఆటంకం కలిగించారనేది కౌశిక్ రెడ్డిపై ఉన్న ఆరోపణ. ప్రజలకు అసౌకర్యం కలిగించారని, పోలీసుల విధులకు అడ్డంకి కలిగించారని, పోలీస్ అధికారులపై అవమానకర వ్యాఖ్యలు చేశాడని కౌశిక్ రెడ్డిపై ఆరోపణలు. శాంతిభద్రతలకు భంగం కలిగించేలా ప్రవర్తించినట్టు కేసు నమోదైంది. ఘటన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఏప్రిల్ 4న ఉదయం 11:30కు విచారణకు హాజరు కావాలని పాడి కౌశిక్ రెడ్డికి నోటీసుల్లో స్పష్టం చేశారు. గుర్తింపు పత్రాలు, సంబంధిత డాక్యుమెంట్లు తీసుకురావాలని.. విచారణకు సహకరించాల్సిందిగా కోరారు. సాక్ష్యాలను చెడగొట్టవద్దని హెచ్చరించారు. నోటీసును పట్టించుకోకపోతే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## హైదరాబాద్‌లో జయలలిత ఇల్లు సీజ్

### ఇంటిపన్ను చెల్లించకపోవడంతో చర్యలు

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి, దివంగత జయలలితకు చెందిన ఇల్లు సీజ్ చేశారు. ఇంటిపన్ను బకాయిలు చెల్లించకపోవడంతో ఈ చర్య తీసుకున్నారు. హైదరాబాద్‌లో ఉన్న ఆమె ఇంటిని జీహెచ్ఎంసీ అధికారులు సోమవారం సీజ్ చేశారు. శ్రీనగర్ కాలనీలో ఉన్న ఆమె ఇంటికి సంబంధించిన ఆస్తి పన్ను బకాయిలు చెల్లించకపోవడంతో అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు. జీహెచ్ఎంసీ అధికారులు ఫిబ్రవరిలోనే ఆస్తిపన్ను బకాయిలపై నోటీసులు జారీ చేశారు. అయితే జయలలితకు సంబంధించివారి నుంచి ఎలాంటి స్పందన రాలేదు. ఈ క్రమంలో శ్రీనగర్ కాలనీలో ఉన్న జీ?4 భవనాన్ని సీజ్ చేశారు. ఈ ఇంటికి సంబంధించి 2017 నుంచి సుమారు రూ.83 లక్షల ఆస్తి పన్ను బకాయిలు ఉన్నాయని సమాచారం. సోమవారం జీహెచ్ఎంసీ ఏఎంసీ బాల్‌రాజ్ ఆధ్వర్యంలో సిబ్బంది జయలలిత ఇంటిని సీజ్ చేశారు. మార్చి 31 వరకు ఓటీఎస్ స్కీమ్ అందుబాటులో ఉందని, ఆ రాయితీ పోగా మొత్తం రూ.82,91,822 మేర బకాయిలు ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. జయలలితకు సంబంధించిన ఈ భవనంలో గతంలో ప్రైవేట్ కార్యాలయాన్ని నిర్వహించారు. అయితే ఈ భవనాన్ని 2017 నుంచి నివాసానికి వాడుకుంటున్నామని.. కాబట్టి రెసిడెన్షియల్‌గా మార్చాలని జీహెచ్ఎంసీ అధికారుల్ని జయలలిత మేనల్లుడు, చెన్నైకి చెందిన దీపక్ జయకుమార్ గతంలో కోరారు.

## హర్మూజ్‌పై ఇరాన్ పట్టుబిగింపు

### ఇక్కడి నుంచే వెళ్లే నౌకలకు టోల్ వసూల్

### ఒక్కో ట్యాంకర్‌పై గరిష్ఠంగా రూ.18.90 కోట్ల టోల్

టెహ్రాన్, అక్షరకలం ప్రతినిధి

చమురు రవాణాలో ప్రపంచానికి అత్యంత కీలకమైన హర్మూజ్ జలసంధిపై ఇరాన్ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మార్గంలో ప్రయాణించే నౌకలపై టోల్ వసూలు చేయడానికి ఆ దేశ పార్లమెంట్ భద్రతా కమిటీ ఆమోదం తెలిపింది. హర్మూజ్ మేనేజ్‌మెంట్ ప్రణాళికకు గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంతో, ఇకపై ఈ జలసంధి గుండా వెళ్లే చమురు ట్యాంకర్ల నుంచి భారీ మొత్తంలో రుసుము వసూలు చేయనున్నారు. ఒక్కో ట్యాంకర్‌పై గరిష్ఠంగా సుమారు రూ.18.90 కోట్ల వరకు టోల్ విధించనున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ఈ నిర్ణయం వెనుక హర్మూజ్‌పై తమ సార్వభౌమాధికారాన్ని బలోపేతం చేయాలన్న లక్ష్యం ఉందని ఇరాన్ అధికారిక మీడియా పేర్కొంది. కొత్త విధానంలో భాగంగా సముద్ర భద్రతను పెంచడం, నౌకాయాన నియంత్రణను కట్టుదిట్టం చేయడం, ఆర్థిక నియమావళిని అమలు చేయడం వంటి అంశాలు ఉన్నాయి. అ టోల్ వ్యవస్థను అనుసరించి ఇప్పటికే 26 నౌకలు ఈ మార్గం గుండా ప్రయాణించినట్లు తెలిపింది. ఆయా నౌకలు అవసరమైన పత్రాలు సమర్పించి అనుమతి కోడ్‌లు పొందినట్లు సమాచారం. అయితే ఈ నిర్ణయంపై అంతర్జాతీయ స్థాయిలో తీవ్ర విమర్శలు వ్యక్తమవు తున్నాయి. దీనిని ఖండిస్తూ, హర్మూజ్ వంటి అంతర్జాతీయ జలమార్గాలపై ఏకపక్ష నియంత్రణను ప్రపంచ దేశాలు అంగీకరించబోవని హెచ్చరించింది. అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రుబియో ఈ చర్యలను వ్యంగ్యంగా విమర్శిస్తూ, అంతర్జాతీయ నౌకాయాన స్వేచ్ఛకు భంగం కలిగించే చర్యలని పేర్కొన్నారు. ఇదే సమయంలో జీ7 దేశాలు కూడా ఈ నిర్ణయాన్ని తప్పుబడుతూ, సముద్ర మార్గాల్లో స్వేచ్ఛాయుత రవాణా కొనసాగేందుకు తక్షణ చర్యలు అవసరమని సూచించాయి.

## 2వ తేదీన శ్రీ హనుమాన్ జయంతి

### హైదరాబాద్‌లో భారీగా శోభాయాత్ర

### సమీక్షించిన వివిధ శాఖల అధికారులు

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

ఏప్రిల్ 2వ తేదీన శ్రీ హనుమాన్ జయంతిని పురస్కరించుకుని హైదరాబాద్ నగరంలో అత్యంత వైభవంగా 'వీర హనుమాన్ విజయ యాత్ర' నిర్వహించేందుకు ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో గత 22 ఏళ్లుగా కొనసాగుతున్న ఈ భారీ శోభాయాత్ర.. ఈ ఏడాది కూడా కర్మన్ ఘాట్ నుండి ప్రారంభమై గౌలిగూడ రామ్ మందిరం చేరుకుంటుంది. అక్కడి నుండి సికింద్రాబాద్ లోని తాడ్‌బండ్ హనుమాన్ దేవాలయం వరకు ఈ యాత్ర సాగనుంది. ఈ భారీ యాత్రను పురస్కరించుకుని వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ సజ్జనార్, జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్, వీహెచ్‌పీ / భజరంగ్‌దళ్ నాయకులు పాల్గొన్నారు. యాత్ర సాగే మార్గంలో భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, పారిశుధ్యం, ఇతర మౌలిక వసతుల కల్పనపై



సుదీర్ఘంగా చర్చించారు. సమావేశం అనంతరం అధికారులు గౌలిగూడ రామ్ మందిరం నుండి అఫ్జల్ గంజ్ మీదుగా తాడ్ బండ్ వరకు రూట్ ఇన్‌స్పెక్షన్ నిర్వహించి, క్షేత్రస్థాయి పరిస్థితులను సమీక్షించారు. ఈ సందర్భంగా భజరంగ్‌దళ్, పలు హిందూ సంఘాల నాయకులు పోలీసులకు కొన్ని ముఖ్యమైన విజ్ఞప్తులు చేశారు. గతంలో అబిడ్స్ చౌరస్తా వంటి ప్రాంతాల్లో బారికేడ్లు ఏర్పాటు చేసి యాత్రకు ఆటంకం కలిగించారని, ఈసారి అలాంటివి పునరావృతం కాకుండా చూడాలని కోరారు. అలాగే యాత్ర ముగిసే వరకు ఏర్పాటు చేసిన కాషాయ జెండాలను, అలంకరణలను తొలగించవద్దని విన్నవించారు. గణేష్ ఉత్సవాల తరహాలోనే శ్రీరామనవమి, హనుమాన్ జయంతి వేడుకలకు కూడా ఎటువంటి ఆంక్షలు లేకుండా పండుగ వాతావరణంలో జరుపుకునేలా సహకరించాలని అధికారులను కోరారు.

## అసెంబ్లీలో సమస్యలు చర్చకు రాకుండా చేశారు

### కేరళ ప్రచారం కోసం 30ననే అసెంబ్లీ వాయిదా

### కాళేశ్వరంపై కేంద్రమంత్రి వ్యాఖ్యలు సరికావు

### మీడియా సమావేశంలో బిఆర్ఎస్ నేత హరీష్ రావు

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

ప్రజా సమస్యలు చర్చకు రాకుండా వివిధ కారణాలతో అసెంబ్లీ సమయాన్ని వృధా చేశారని మాజీ మంత్రి, డిప్యూటీ ఎ÷–లోర్ లీడర్ హరీష్ రావు అన్నారు. అసెంబ్లీని ఇష్టం వచ్చినట్లు నడిపారని.. అసెంబ్లీలో టీ బ్రేక్ అని చెప్పి, ముఖ్యమంత్రి ఢిల్లీ నుండి వస్తున్నాడని ఒకరోజు, కేరళ నుండి వస్తున్నాడని ఒకరోజు.. నాలుగు గంటలు వృథా చేశారన్నారని ఆరోపించారు. మీడియా సమావేశంలో హరీష్ రావు మాట్లాడుతూ.. ఒకరోజు పెండ్లి ఉందని పోతరు, ఒకరోజు ÷నాన్స్ మినిస్టర్ ప్రిపేర్ అవుతున్నాడని అని సభ ఆపేస్తారు. అసలు సభకు వచ్చి ప్రిపేర్ అవుతారా, ప్రిపేర్ అయ్యాక సభకు వస్తారా..? అని హరీష్ రావు ప్రశ్నించారు. ఒకరోజు విద్యుత్ ఉద్యోగులకు చెక్కులు ఇవ్వాలని 4 గంటలు వృథా చేశారని.. మండిపడ్డారు. కేరళ ఎన్నికల కోసం శాసనసభని 30వ తేదీనే బంద్ పెట్టారు. కేరళ ఎన్నికలు మీకు అవసరం ఏమో..? తెలంగాణ ప్రజలకు, బీఆర్ఎస్ పార్టీకి శాసనసభ ముఖ్యం, ప్రజా సమస్యలు ముఖ్యమని హరీష్ రావు స్పష్టం చేశారు. శాసనసభలో పహిల్వాన్లు అని రేవంత్ రెడ్డి అంటాడు, కత్తులతో తలలు తీసేస్తామని ఇంకో సభ్యుడు అంటాడు. మరి ఇవన్నీ ఎథిక్స్ కమిటీకి రిఫర్ చేయరా..? కాంగ్రెస్ సర్కార్‌ను హరీష్ రావు ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి ఎన్నోసార్లు అనాగరిక భాష మాట్లాడాడు, మరి అది రిఫర్ చేయరా ఎథిక్స్ కమిటీకి..? అని అడిగారు. మీరు అసెంబ్లీలో మా గొంతు నొక్కే ప్రయత్నం చేసినా, ప్రజాక్షేత్రంలో మిమ్మల్ని నిలదీస్తూనే ఉంటామని హరీష్ రావు హెచ్చరించారు. రేవంత్ రెడ్డి, సీఆర్ పాటిల్ వ్యాఖ్యలకు మధ్య తేడా లేదని హరీష్ రావు అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వమే అన్ని అనుమతులు ఇచ్చింది. కేంద్ర ప్రభుత్వం, కేంద్ర మంత్రులు, సుప్రీంకోర్టు కూడా కాళేశ్వరం చాలా గొప్ప ప్రాజెక్టు అని ప్రశంసించాయి. నితిన్ గడ్కరీ, పీవీ నరసింహన్ లాంటి ఎందరో ప్రముఖులు కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణాకు వరప్రదాయిని అని అన్నారు. ఇటీవల పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వం పెట్టిన ఎకనామిక్ సర్వేలో కాళేశ్వరం వల్ల సాగు భూమి విస్తీర్ణత పెరిగిందని చెప్పింది. అసెంబ్లీలో ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా కాళేశ్వరం వల్ల గత రెండేళ్లలో వేల ఎకరాల సాగు భూమి విస్తీర్ణత పెరిగిందని నివేదిక పెట్టాడు. ఆలేరు నియోజకవర్గంలో గంధమల్ల ప్రాజెక్టుకు, మూసీలో తెచ్చే గోదావరి నీళ్లు కాళేశ్వరం నుండి వచ్చేవే కదా అని అన్నారు. సీఆర్ పాటిల్ ఒకసారి తెలంగాణకు వచ్చి ఇక్కడ రైతులను అడిగితే, నీళ్లు ఎప్పుడు వచ్చాయి, ఎలా వచ్చాయని స్పష్టంగా తెలుస్తుందన్నారు. కేవలం బీఆర్ఎస్ పార్టీ మీద బురదజల్లడానికే కాళేశ్వరం గురించి తప్పుగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఒక్క రూ.50 కోట్లు ఇస్తే ఇంకొక 2 లక్షల ఎకరాల ఆయకట్టు వస్తుందని, రెండేళ్ల నుండి దాదాపు 20 లేఖలు రాస్తున్నా ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పందిస్తలేదని అన్నారు. మీకు మా మీద కోపం ఉంటే తీర్చుకోండి.. కానీ ఆ కోపాన్ని రైతుల మీద చూపకండని హరీష్ రావు విజ్ఞప్తి చేశారు.

## అసోంలో మహిళలకు మూడువేల తాయిలం

### 31 హామీలతో బిజెపి మేనిఫెస్టో విడుదల

గౌహతి,

త్వరలో ఎన్నికలు జరగనున్న అస్సాంలో మంగళవారం బిజెపి సంకల్ప పాత్ర పేరుతో 31 హామీలతో మేనిఫెస్టోను విడుదల చేసింది. ఈ హామీల్లో కీలకంగా ఉమ్మడి పౌరస్మృతి (యుసిసి), మహిళలకు అరుణోదరు పథకం కింద నెలకు మూడువేల రూపాయల్ని నేరుగా తమ బ్యాంకు అకౌంట్లలో జమ చేయడం వంటివి ఉన్నాయి. మేనిఫెస్టో విడుదల సందర్భంగా ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ మాట్లాడుతూ.. 'అస్సాంని ప్రకాశవంతమైన రాష్ట్రంగా తీర్చిదిద్దడమే బిజెపి లక్ష్యంగా పెట్టుకుంది' అని ఆయన అన్నారు. ఉత్తరాఖండ్, గుజరాత్ రాష్ట్రాల మాదిరిగానే అస్సాంలో కూడా యుసిసిని అమలు చేయడమే బిజెపి అజెండా అన్నారు. అలాగే లవ్ జీహాద్‌కు వ్యతిరేకంగా చర్యలు తీసుకుంటాం అని ఆయన అన్నారు. యుసిసిని రాజ్యాంగంలోని ఆరవ షెడ్యూల పరిధిలోకి వచ్చే ప్రాంతాల నుంచి మినహాయిస్తామని, గిరిజన వర్గాల్లో దీని అమలు చేయమని ఆయన అన్నారు. రద రహిత అస్సాంను మార్చేందుకు రాబోయే రెండేళ్లలో 18 వేల కోట్లను ఖర్చు చేస్తాం. లక్షపతి దీదీ పథకం కింద 40 లక్షల మంది మహిళలకు 25 వేల రూపాయలు అందిస్తాం. వచ్చే ఐదేళ్లలో రెండు లక్షల జాబ్‌లు ఇస్తాం. ఒక జిల్లా, ఒక కళాశాల, ఒక విశ్వవిద్యాలయం, ఒక ఇంజనీరింగ్ కళాశాలను ఏర్పాటు చేస్తాం. అరుణోదరు పథకం కింద ఇస్తున్న రూ. 1250లను పెంచి మహిళలకు 3,000లు అందించడానికి ప్రయత్నిస్తాం అని హిమంతబిశ్వ శర్మ అన్నారు. మేనిఫెస్టో విడుదల కార్యక్రమంలో సిఎం హిమంత బిశ్వ శర్మ, కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, సర్బానంద సోనోవాల్, ఆ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు దిలీప్ సైకియా హాజరయ్యారు.

## 31వ రోజుకు చేరుకున్న ఇరాన్ యుద్ధం

### సెకనుకు సుమారు 9.8 లక్షలు ఖర్చు చేస్తున్న అమెరికా

న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి

ఇరాన్‌పై అమెరికా భీకరంగా దాడి చేస్తూ..విధ్వంసకర పేలుడు పదార్థాలు, క్షిపణులను ఆ దేశం వినియోగిస్తున్నది. చాలా ఖరీదైన ఆ ఆయుధాల వల్ల.. అమెరికా అనూహ్య రీతిలో యుద్ధం కోసం ఖర్చు చేస్తున్నది. ఇరాన్ వార్ కోసం అమెరికా ఖర్చు చేస్తున్న గణాంకాలను పరిశీలిస్తే షాక్ అవ్వాల్సిందే. ఇరాన్ వార్ కోసం ప్రతి సెకనుకు అమెరికా సుమారు 9.8 లక్షలు అంటే 10వేల డాలర్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిసింది. ప్రస్తుతం యుద్ధం 31వ రోజుకు చేరుకున్నది. అమెరికా పన్నుదారులకు చెందిన సుమారు 2.63 లక్షల కోట్లు ఇప్పటి వరకు ఖర్చు అయినట్లు తెలుస్తోంది. స్టాక్ హోమ్ ఇంటర్నేషనల్ పీస్ రీసర్చ్ ఇన్‌స్టిట్యూట్ పరిశోధకులు ఈ విషయాన్ని చెప్పారు. ఫిబ్రవరి 28వ తేదీన ప్రారంభమైన యుద్ధం ప్రస్తుతం భీకర స్థాయికి చేరుకున్నది. ఈ యుద్ధం కోసం ప్రతి రోజు అమెరికా ప్రభుత్వం దాదాపు 8455 కోట్లు(890 మిలియన్ల డాలర్లు) ఖర్చు చేస్తున్నది. పేలుడు పదార్థాలు, ఎయిర్ ఆపరేషన్స్, నేవీ డిఎ÷–లాయ్‌మెంట్, మిస్సైల్ డిఫెన్స్, ఇంటెలిజెన్స్, లాజిస్టిక్స్‌తో అన్ని ఖర్చులు లెక్కేస్తున్నారు. ఎస్ఐపీఆర్ఐ నివేదికలో ఈ విషయాలు వెల్లడయ్యాయి. మునిషన్స్, మిస్సైళ్లకు ఎక్కువ ఖర్చు అవుతోంది. ప్రతి రోజు వాటి కోసం సుమారు 3040 కోట్లు ఖర్చు చేస్తున్నారు. అంటే మొత్తం ఖర్చులో అది 36 శాతంగా ఉంది. తోమాహాక్ క్రూయిజ్ మిస్సైళ్లు, జేడీఏఎం బాంబులు, ప్రిసిషన్ గైడెడ్ బాంబులు ఉన్నాయి. వైమానిక ఆపరేషన్స్ కోసం ప్రతి రోజు సుమారు 2327.5 కోట్లు ఖర్చు చేస్తున్నారు. రోజు వారి ఖర్చులో ఇది 27.5 శాతంగా ఉంది. నౌకాదళ ఆపరేషన్స్ కోసం ప్రతి రోజు సుమారు 1475 కోట్లు ఖర్చు చేస్తున్నారు. యుద్ధ నౌకల మోహరింపు, డెస్ట్రాయర్లు, సబ్‌మెరైన్లు ఈ జాబితాలో ఉన్నాయి. మిస్సైల్ డిఫెన్స్ సిస్టమ్స్ థాడ్, పాట్రియాట్, ఏజిష్ బీఎండీ కోసం ప్రతి రోజు సుమారు 902 కోట్లు ఖర్చు చేస్తున్నారు. ఇది రోజువారీ ఖర్చులో 11 శాతంగా ఉన్నట్లు పరిశోధకులు చెబుతున్నారు. ఇంటెలిజెన్స్, సైబర్ ఆపరేషన్స్ కోసం 427 కోట్లు ఖర్చు చేస్తున్నారు. ఐఎస్ఆర్ ఎ÷–లాట్‌ఫామ్స్, శాటిలైట్ ఇమేజ్‌లు, సైబర్ ఆపరేషన్స్ దీంట్లో ఉన్నాయి. పర్సనల్, లాజిస్టిక్స్ కోసం ప్రతి రోజు 285 కోట్లు ఖర్చు చేస్తున్నారు. ఇరాన్‌పై యుద్ధం ఖర్చు మితిమీరిన నేపథ్యంలో.. ఈ అంశంపై గల్ఫ్ దేశాలతో అమెరికా చర్చించే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. యుద్ధ ఖర్చుల్లో గల్ఫ్ దేశాల సహాయాన్ని అమెరికా కోరే అవకాశాలు ఉన్నాయి. 1990లో జరిగిన గల్ఫ్ వార్ సమయంలో జపాన్, జర్మనీ దేశాలు అమెరికాకు సాయం చేశాయి. ప్రస్తుతం తమకు నష్ట పరిహారం చెల్లించాలని ఇరాన్ కూడా డిమాండ్ చేస్తున్నది. ఈ నేపథ్యంలో గల్ఫ్ దేశాలను అమెరికా సాయం కోరే ఛాన్సు ఉన్నట్లు అంచనా వేస్తున్నారు.

## ఇప్పపూవు సారాకు వేల ఏళ్ల చరిత్ర

### దీనిపై మాట్లాడితే దుష్ప్రచారమా?

### మీడియా సమావేశంలో ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి

హైదరాబాద్,

తను ఇప్పపూవు సారా గురించి చెబితే తనపై కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి ఆరోపించారు. కల్తీసారా తాగకండి అంటే తనను బద్నాం చేస్తారా అంటూ ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయ నాయకులకు ప్రైవసీ అనేది లేకుండా పోయిందంటూ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం హైదరాబాద్‌లో ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. ఆదివాసీలు లిక్కర్ తయారుచేస్తే తప్పా? కార్పొరేట్ కంపెనీలు చేస్తే కరెక్టా? అని ఆయన ప్రశ్నించారు. ఇప్పసారాకు 3 వేల ఏళ్ల చరిత్ర ఉందని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. ఇప్పసారా ఇండియన్ లిక్కర్ అని ఆయన అభివర్ణించారు.ఇప్పసారాకు శతాబ్దాల చరిత్ర ఉందని అనిరుధ్‌రెడ్డి ఇటీవల వెల్లడించారు. ఈ రకమైన సారా తాగడం వల్ల ఆరోగ్యానికి మేలు జరుగుతుందన్నారు. గతంలో దీన్ని తాగి 110 ఏళ్లు బతికారని ఆయన వివరించారు. అనిరుధ్ వ్యాఖ్యలపై ప్రజలు తమదైన శైలిలో సోషల్ మీడియా వేదికగా స్పందిస్తున్నారు. ఈ సందర్భంగా సినీతారలపై అనిరుధ్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను డ్రగ్ టెస్ట్ చేయించుకున్నానని.. అలాగే సినీతారలు కూడా టెస్ట్ చేయించు కోవాలని ఆయన సూచించారు. వారిపైనే అధికంగా డ్రగ్స్ ర్యూమర్స్ ఉన్నాయని గుర్తుచేశారు. కానీ రాజకీయ నాయకులపై ఈ పుకార్లు తక్కువేనన్నారు. ప్రతి 90 రోజులకు ఒకసారి డ్రగ్ టెస్ట్ చేయించు కోవాలంటూ సినీనటులకు సూచించారు. డ్రగ్ టెస్ట్‌లో నెగెటివ్ వస్తేనే షూటింగ్స్‌లో పాల్గొనేందుకు అనుమతించాలని ఆయన స్పష్టం చేశారు. డ్రగ్స్ బారినపడిన వారు చిత్ర పరిశ్రమలలోనే అధికంగా ఉన్నారని ప్రజలు భావిస్తున్నారని ఎమ్మెల్యే చెప్పారు. సీఎం రేవంత్ మద్యం, ధూమం వంటివాటికి దూరంగా ఉంటారన్నారు. తాము కూడా డ్రగ్స్‌కు దూరంగా ఉండాలనుకుంటున్నామని అనిరుధ్‌రెడ్డి పేర్కొన్నారు.

## కర్నాటకలోని తుంగభద్ర డ్యామ్ గేట్ల బిగింపు

బళ్లారి,

కర్నాటకలోని తుంగభద్ర డ్యామ్ గేట్ల బిగింపు పనులను ఎపి మంత్రి పయ్యావుల కేశవ్ మంగళవారం పరిశీలించారు. డ్యామ్ సైట్ నుంచి సిఎం చంద్రబాబుకు ఫోన్ చేసి.. కొత్త గేట్లు అమరుస్తున్న పనులను వివరించారు. గేట్ల బిగింపు పక్రియ పూర్తయ్యేందుకు ఇంకా ఎన్ని రోజుల సమయం పడుతుందని ముఖ్యమంత్రి ఆరా తీశారు. ఏప్రిల్ నెలాఖరుకు పనులు పూర్తికానున్నట్లు పయ్యావుల చెప్పారు. ఎపి ప్రభుత్వం చొరవతో కర్నాటక కూడా త్వరితగతిన పనులు చేపట్టిందని తెలిపారు. గేట్ల బిగింపు పక్రియ పనులు పూర్తయితే కర్నూలు, అనంతపురం జిల్లాలకు ప్రయోజనం చేకూరుతుందని సిఎం చంద్రబాబు అన్నారు. సీమ జిల్లాలకు మేలు కలిగేలా నిధులు కేటాయింపుపై ముఖ్యమంత్రికి పయ్యావుల ధన్యవాదాలు తెలిపారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# ముంచుకొస్తున్న మంచినీటి సమస్య !

**ఎండలు ముదురుతున్నాయి. ఇప్పడే 40 డిగ్రీలకు చేరువలో ఉన్నాం. రానున్న రెండు నెలలు దారుణంగా ఉండే పరిస్థితులు కానవస్తున్నాయి. వాతావరణశాఖ కూడా ఇదే హెచ్చరిక చేస్తోంది. పశ్చిమాసియా యుద్ధం వల్ల వాతావరణంలో వేడి పెరిగిందని కూడా ఆందోళన వస్తోంది. అయితే ఇది ఎంతవరకు నిజమన్నది పక్కన పెడితే ఎండలు మాత్రం ముదురుతున్నాయి. ఇప్పటికే వేసవి మొదలు కావడంతో దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల్లో తాగునీటి కొరత తీవ్రమైంది. 2030 నాటికి దేశంలోని 21 ప్రధాన నగరాల్లో భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటే ప్రమాదం వుందని గణాంకాలు చెబుతున్నాయి. పర్యావరణ విధ్వంసం కూడా దీనికి ప్రధాన కారణం. మనం భూగర్భ జలాలను, నీటి వనరులను కోల్పోవడమే కాదు, ఉన్న నీటిని కూడా విషపూరితం చేస్తున్నామని అనేక నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. స్వచ్ఛమైన నీరు అందించడం ప్రభుత్వాల బాధ్యత. ప్రజల ప్రాథమిక హక్కులను కూడా కాపాడలేని పరిస్థితిలో ప్రభుత్వాలున్నాయి. దేశంలో ఏటా 3.77 కోట్ల మంది కలుషిత నీటి వల్ల వ్యాధుల బారిన పడుతున్నారు. డయేరియా వంటి వ్యాధులతో ప్రాణాలు కోల్పోతున్నారు. లక్ష్యాలు గొప్ప వుంటే సరిపోదు, వాటి అమలు కూడా అంతే గొప్పగా వుండాలి. కాగితాలపై కనిపించే ప్రణాళికలు ఆచరణలో అమలుకు నోచుకోవాలి. పారదర్శకత లేని వ్యవస్థలో ప్రజాప్రయోజనం కనిపించదని తెలుసుకోవాలి.**

ఈ క్రమంలో ప్రజలు జాగరూకులై ఉండాల్సిందే. ఏటా ఎండాకలం అనగానే మంచినీటి సమస్య, సాగునీట సమస్యలు వస్తున్నాయి. ఏళ్లు గడుస్తున్నా పక్కా ప్రణాళికలు లేకపోవడం వల్ల ఈ సమస్యలు వస్తున్నారు. దేశవ్యాప్తంగానూ, తెలుగు రాష్ట్రాల్లోనూ సాగు,తాగునీటి సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయి. చివరి భూములకు నీరు అందక అప్పడే రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తాగునీటి కోసం అనేక జిల్లాల్లో సమస్యలు ఉన్నాయి. ఈ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించే చర్యలు చేపట్టడం లేదు. జనాభా పెరుగుదల కారణంగా నీటి సరఫరా సమస్యలు వస్తున్నాయి. నీటి వనరులు లేని ప్రాంతాల్లో తీవ్రమైన నీటి ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. ఇది సామాజిక, ఆర్థిక అభివృద్ధిని ప్రభావితం చేస్తున్నది. భవిష్యత్తరాలకు సురక్షిత నీటిని అందించాలన్న లక్ష్యం నీరుగారి పోతోంది. నీటిని సంరక్షించుకోకపోతే, భవిష్యత్ అంధకారమౌతుందని, జీవకోటి మనుగడ ప్రశ్నార్థకమవు తుందని గుర్తించడం లేదు. భూమిలో బోర్లు వేసి నీటిని తోడుతున్నా, నీటిని రీఛార్జ్ చేయలేక పోతున్నాం. మానవాళి మనుగడకు నీరే ప్రాణాధారం. అని గుర్తించి అందుకు అనుగుణంగా గట్టి చర్యలు తీసుకోవడం లేదు. నీరు లేకుండా జీవం లేదు. నీటి లభ్యత వున్న నదీ పరివాహక ప్రాంతాలు, తీరప్రాంతాల్లోనే ప్రాచీన నాగరికతలు, ఆధునిక సమాజాలు అభివృద్ధి చెందాయి. భవిష్యత్‌లో ఎదురయ్యే నీటి సంక్షోభాలను అధిగమించేందుకు, ప్రజల్లో అవగాహన కల్పించే ప్రయత్నాలు జరగడం లేదు. నేటికీ ప్రపంచ వ్యాప్తంగా 200 కోట్ల మందికి పైగా ప్రజలకు రక్షిత తాగునీరు అందుబాటులో లేదు. నీటి సమస్య ముందుగా బాధించేది మహిళలనే. ఇప్పటికీ ట్రైబల్ ఏరియాలో నీటికోసం నానా అవస్థలు పడుతున్నారు. ప్రతిరోజూ 20కోట్ల మంది భారతీయులు సుదూరాలకు నడిచివెళ్లి నీటిని తెచ్చుకుంటున్నట్లు నివేదికలు చెబుతున్నాయి. వీరిలో అత్యధికులు మహిళలు, బాలికలే. ఐదేళ్లలో గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతి ఇంటికీ కొళాయి ద్వారా రక్షిత మంచినీరు అందిస్తామని 2019లో ఆర్భాటంగా 'జల్ జీవన్ మిషన్' పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రారంభించింది. ఈ పథకం 2024 నాటికి పూర్తికావాల్సి వుండగా, చాలా రాష్ట్రాల్లో అసలు అమలుకే నోచుకోలేదు. దీంతో ఈ పథకం కాలపరిమితిని 2028 వరకూ పొడిగించడంతో పాటు, కేటాయిం పులను కూడా రూ.8.69 లక్షల కోట్లకు పెంచుతూ ఇటీవల ప్రధాని మోడీ అధ్యక్షతన కేంద్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. తెలంగాణలో మిషన్ భగీరథ ప ఏరుతో భారీ కుంభ కోణం చేసిన గత బిఆర్ఎస్ పాలకులు దానిని కప్పిపుచ్చుకునేందుకు నానా గడ్డీ కరుస్తున్నారు. చెరువుల పునరుద్ధరణ, మిషన్ భగీరథ పేరుతో వేలకోట్లు దండుకున్నారు. మనకు జీవనదులు, సహజ నీటి చెరువులు పుష్కలంగా ఉన్నా వాటి నీటిని పూర్తిస్థాయిలో వాడుకునేలా ప్రయత్నాలు జరగడం లేదు. జరిగే ప్రయత్నాల వెనక భారీ కుంభకోణాలు దాగి వుంటున్నాయి. జల్ జీవన్ మిషన్ సహా ప్రభుత్వ నీటి పథకాలన్నిటినీ చిత్తశుద్ధితో అమలు చేస్తే, బొట్టు బొట్టు భద్రం చేస్తే.. ప్రజలు నీటి గండం నుంచి గట్టెటెక్కుతారు. నదీ జలాలలను సక్రమంగా పొలాలు, ఇళ్లకు మళ్లించేలా ప్రణాకలు చేపట్టలి. రాష్ట్రాల మధ్య జలజగడాలను ఆపి, నీటి సద్వినియోగం చేసుకోవాలి. ఏటా లక్షల క్యూసెక్కులు సముద్రం లో కలిసి పోకుండా ప్రణాళికులు చేపట్టాలి. అప్పుడే సాగు, తాగునీటి సమస్యలకు చెక్ పడుఉతంది.

# గ్రామ, వార్డు సభలను పకడ్బందీగా నిర్వహించాలి

## రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మార్చి 31:**



ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా గ్రామసభలు, వార్డు సభలు పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. మంగళవారం హైదరాబాద్ నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, వివిధ శాఖల కార్యదర్శులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులతో ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించే గ్రామసభలు, వార్డు సభల పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, ఏప్రిల్ 2వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా ప్రణాళిక ప్రకారం గ్రామసభలు, వార్డు సభలు నిర్వహించాలని, ఈ సభలకు స్థానిక ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని తెలిపారు. గ్రామసభలు, వార్డు సభలు మొదటగా తెలంగాణ గీతంతో ప్రారంభించి, సంబంధిత సర్పంచులు, కౌన్సిలర్లు, కార్పొరేటర్ల ప్రారంభ ఉపన్యాసం తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి సందేశం చదివి వినిపించాలని తెలిపారు. గ్రామసభలు, వార్డు సభలలో సంబంధిత గ్రామ, వార్డు ప్రజలకి రాష్ట్ర ప్రభుత్వ అందిస్తున్న పథకాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. రైతు భరోసా, గృహజ్యోతి పథకంలో 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యం పంపిణీ తదితర రాష్ట్ర ప్రభుత్వ పథకాల లబ్దిదారుల వివరాలు చదివి వినిపించాలని తెలిపారు. అర్హులైన వారికి పథకాలను అందించేందుకు తీసుకోవలసిన చర్యలపై ప్రజలకు వివరించాలని తెలిపారు. సభలలో ప్రజలతో మాట్లాడించాలని, గ్రామసభల కొరకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం జూన్ 2వ తేదీ నుంచి ప్రారంభించే ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమా పథకం, ప్రభుత్వ పాఠశాలలలో చదివే విద్యార్థులకు అల్పాహార పథకం, మధ్యాహ్న భోజన పథకాలపై ప్రజలకు వివరించాలని తెలిపారు. సాంస్కృతిక శాఖ ద్వారా ప్రతి జిల్లాలో కళాకారులు అందుబాటులో ఉన్నారని, వారి ద్వారా ప్రచారం నిర్వహించేందుకు కార్యాచరణ రూపొందించుకోవాలని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు ఇకపై మ్యానువల్ టోకెన్ల జారీ ఉండదని, ఏప్రిల్ 1వ తేదీ నుండి ఇసుక రవాణాను ఆన్ లైన్ ద్వారా నిర్వహించాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా గ్రామసభలు, వార్డు సభల నిర్వహణకు తగిన ఏర్పాట్లు చేయడం జరిగిందని, సంబంధిత ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్ల ద్వారా సభలు నిర్వహించే ప్రాంతాలలో ఫ్లెక్సీలు, బ్యానర్లు ఏర్పాటు చేసి రాష్ట్ర ముఖ్యమంత్రి సందేశం కొరకు ఆడియో సిస్టం ఏర్పాటు చేస్తామని తెలిపారు. మహిళలకు, పురుషులకు ప్రత్యేక ఏర్పాట్లు, త్రాగునీరు సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. గ్రామసభలు, వార్డు సభలలో స్థానిక ప్రజా ప్రతినిధుల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సర్ సర్వేను విజయవంతం చేయాలి

**మందమర్రి, మార్చి 31 అక్షర కలం ప్రతినిధి:**




మండలంలో ఓటర్ జాబితా ప్రత్యేక సవరణ (సర్)– 2026 సర్వేని విజయవంతం చేయాలని మండల తహశీల్దార్ పి సతీష్ కుమార్ కోరారు. మంగళవారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో మండల నాయబ్ తహశీల్దార్ సంతోష్ తో కలిసి మండలంలోని వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల తహశీల్దార్ సతీష్ కుమార్ మాట్లాడుతూ, సర్ సర్వేకి సంబంధించిన వివరాలు తెలియజేశారు. మండలంలోని ప్రతి ఓటరు తమ ఓటరు గుర్తింపును తప్పనిసరిగా సరిచూసుకొని, బూత్ లెవెల్ అధికారి (బిఎల్ఓ) కు ఎన్యూమరేటర్ ఫారం ను పూర్తి వివరాలతో సమర్పించాలని సూచించారు. ఓటరు గుర్తింపు కార్డులో ఏమైనా పొరపాట్లు ఉన్నట్లయితే వాటిని సరి చూసుకోవాలన్నారు. బూతు స్థాయిలో సహాయకులుగా పనిచేయడానికి బూత్ లెవెల్ ఏజెంట్లు (బిఎల్ఏ)లను నియమిస్తున్నామని, ఈ కార్యక్రమానికి వారి సహకారం ఎంతో అవసరమని తెలిపారు. ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో ప్రతి ఓటరు పాల్గొని, సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# అసత్య ప్రచారాలను నమ్మకండి

**ఎస్పీఆర్ పాఠశాల డైరెక్టర్ వరప్రసాద్**

**కొండమల్లేపల్లిలో ఎస్ పి ఆర్ నూతన బ్రాంచ్ ప్రారంభం**

**తల్లిదండ్రులను తప్పుదోవ పట్టించే**



**పాఠశాలలపై జాగ్రత్త**

**అక్షరకలం దేవరకొండ**

ప్రముఖ విద్యాసంస్థ సర్వేపల్లి రాధాకృష్ణ (ఎస్ పి ఆర్) పాఠశాలపై సోషల్ మీడియాలో కొన్ని ప్రైవేటు పాఠశాలలు చేస్తున్న అసత్య ప్రచారాలను తల్లిదండ్రులు నమ్మవద్దని ఆ పాఠశాల డైరెక్టర్ వరప్రసాద్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గత 22 సంవత్సరాలుగా నల్గొండ పట్టణంలో ఎస్పీఆర్ పాఠశాల అత్యున్నత ప్రమాణాలతో నడుస్తోందని, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు తాము నిరంతరం కృషి చేస్తున్నామని ఆయన తెలిపారు. నల్గొండ జిల్లా వ్యాప్తంగా తమకు కేవలం మూడు బ్రాంచీలు మాత్రమే ఉన్నాయని, ఈ విద్యా సంవత్సరం (2026–27) నుండి కొండమల్లేపల్లి పట్టణంలో నూతనంగా ఎస్పీఆర్ పాఠశాలను ప్రారంభిస్తున్నట్లు స్పష్టం చేశారు. గత విద్యా సంవత్సరంలో కొన్ని పాఠశాలలు తమ 'ఎస్పీఆర్' పేరును అక్రమంగా వాడుకుని, తల్లిదండ్రులను మభ్యపెట్టి అడ్మిషన్లు చేయించుకున్నాయని ఆయన ఆరోపించారు. తమ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీసేందుకు కొందరు కుట్ర పన్నుతున్నారని మండిపడ్డారు. అసత్య ప్రచారాలు చేసే విద్యాసంస్థలను నమ్మి మోసపోవద్దని, తమ పిల్లల బంగారు భవిష్యత్తును పాడు చేసుకోవద్దని వరప్రసాద్ కోరారు. అడ్మిషన్లు తీసుకునే ముందు పాఠశాల గుర్తింపును, యాజమాన్యం వివరాలను సరిచూసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో పాఠశాల ప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నార్కట్‌పల్లిలో ట్రాఫిక్ తనిఖీలు

## మైనర్లకు వాహనాలు ఇచ్చిన తల్లిదండ్రులకు కౌన్సిలింగ్

**అక్షర కలం : నకిరేకల్ నియోజకవర్గం**




నార్కెట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు ట్రాఫిక్ నిబంధనలను పకడ్బందీగా అమలు కోసం నార్కట్ పల్లి మండల కేంద్రంలో పోలీసులు మంగళవారం ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో చాలామంది మైనర్లు వాహనాలు లైసెన్స్ లేకుండా పట్టుబడ్డారు. సరైన ధ్రువపత్రాలు లేకుండా వాహనాలను రోడ్లపైకి తీసుకురావడం ద్విచక్ర వాహనాలపై ట్రిపుల్ రైడింగ్ వల్ల ప్రమాదాలకు కారణం అవుతున్నాయని పోలీసులు గమనించి నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడిపిన పలువురు మైనర్లను గుర్తించి వారి వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకొని స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించారు. పట్టుబడ్డ మైనర్ల తల్లిదండ్రులను పోలీస్ స్టేషన్ కు పిలిపించి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా నార్కట్ పల్లి ఎస్సై విష్ణుమూర్తి మాట్లాడుతూ పిల్లల చేతికి వాహనాలు ఇచ్చి వారి ప్రాణాలకు ప్రమాదంలో పడేయకండి అని తెలిపారు మైనర్ డ్రైవింగ్ నేరం మాత్రమే కాదని అది ప్రాణాంతకం అవుతుందని హెచ్చరించారు. భవిష్యత్తులో ఇలాంటి నిబంధన ఉల్లంఘనకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలను పాటించి పోలీసులకు సహకరించాలని , సురక్షిత ప్రయాణం లక్ష్యంగా వాహనాలు నడపాలని తెలిపారు. ముఖ్యంగా యువత వేగం కన్నా ప్రాణాలే ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో నార్కట్ పల్లి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# ఆశలపై అక్రమ నిర్బంధాన్ని వ్యతిరేకించండి

**అక్షరకలం, చండూరు**

నాంపల్లి మండల కేంద్రంలో అంబేడ్కర్ చౌరస్తా లో ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) మండల కమిటీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆశ వర్కర్ల పైన నిర్బంధ ఖండ వ్యతిరేకిస్తూ రాష్ట్రవ్యాప్తంగా పిలుపులో భాగంగా రాస్తారోకో రెండు గంటల పాటు వాహనాలు ఆపి నినాదాలతో నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి సిఐటియు మండల కన్వీనర్ ఎదుళ్ళ సునీత మాట్లాడుతూ..రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఆశ వర్కర్లకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, శాంతియుతంగా చేస్తున్న కార్యక్రమాలను హౌస్ అరెస్టులతో, అక్రమ అరెస్టులతో నిర్బంధకాండ విభజిస్తుందని, ఈ సందర్భంగా వారు అన్నారు.తక్షణమే ఆశలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని,కనీస వేతనం అమలు చేయాలని,లేనియెడల ఆశ ఉద్యమం ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు రమావత్ కవిత, జిల్లా కమిటీ సభ్యురాలు కోరే లలిత, శోభ,యాదమ్మ, రజిత, అంజమ్మ, అరుణ, జ్యోతి,సైదమ్మ, పద్మ, కౌసల్య, లక్ష్మమ్మ, సునీత,విజయలక్ష్మి, శంకరమ్మ, తదితరులు పాల్గొన్నారు.



# చిట్యాల మున్సిపల్ కమిషనర్ దండు శ్రీను పదవి విరమణ

**ఘనంగా సన్మానించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే వేముల వీరేశం**


**అక్షర కలం : చిట్యాల**

చిట్యాల మున్సిపల్ కమిషనర్ సేవలు అందించి మంగళవారం పదవి విరమణ తీసుకుంటున్న దండు శ్రీను కు పదవి విరమణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిట్యాల మున్సిపాలిటీ అభివృద్ధిలో దండు శ్రీను అందించిన సేవలు మరువలేనివని కొనియాడారు. ప్రభుత్వ నిబంధనలకు లోబడి ప్రజలకు జవాబుదారీగా ఉంటూ విధులను నిర్వహించారని అన్నారు. ఆయన పదవీ విరమణ జీవితం సజావుగా సాగాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మున్సిపల్ చైర్మన్ పందిరి గీత, వైస్ చైర్మన్ గుండెబోయిన శ్రీలక్ష్మి,, వార్డు కౌన్సిలర్లు జిల్లా కాంగ్రెస్ నాయకులు పోకల దేవదాస్, కనకదుర్గ ఆలయ చైర్మన్ మారవున ఆంజనేయులు, తో పాటు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..



అక్షరకలం
తెలుగు దినపత్రిక

# ఆట



## నా కడుపులో బిడ్డకు తండ్రి

# విరాట్ కోహ్లానే..

సోషల్ మీడియా వచ్చిన తర్వాత చాలా మంది రీల్స్ పిచ్చితో పిచ్చి పిచ్చి వేషాలు చాలానే వేస్తున్నారు. లైకులు పిచ్చితో కొంతమంది ప్రాణాల మీదకు తెచ్చుకుంటుంటే మరికొంతమంది చిత్రవిచిత్రమైన పనులు చేస్తుంటారు. అవి చూస్తే కొన్నిసార్లు నవ్వు వస్తుంది కానీ చాలా సార్లు చిరాకు కూడా వస్తుంది. అలాంటి వీడియోనే ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతుంది. సోషల్ మీడియా ఇన్ఫుయెన్సర్స్ చాలా మంది రకరకాలుగా పాపులర్ అవుతుంటారు. కొందరు గ్లామర్ తో మరికొంతమంది కామెడీతో, ఇంకొంతమంది తమ యాక్టింగ్ స్కిల్స్ తో క్రేజ్ తెచ్చుకుంటుంటారు, వీరందరి కంటే ఎక్కువ మంది క్రింజ్ తో పాపులర్ అవుతుంటారు. ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్న ఓ వీడియో. ఓ అమ్మాయి తన కడుపులో బిడ్డకు తండ్రి విరాట్ కోహ్లీ అంటూ వీడియోలు చేసి షాక్ ఇచ్చింది. అంతే కాదు విరాట్ తనకు లవ్ బైట్ ఇచ్చాడని వీడియోలు చేసి సోషల్ మీడియాలో షేర్ చేస్తుంది ఆమె.. ఆమె పేరు పెద్దగా ఎవ్వరికీ తెలియదు కానీ.. సోషల్ మీడియాలో గతంలో స్వేయ్ గర్ల్ పేరుతో వీడియోలు చేసేది. క్రికెటర్ విరాట్ కోహ్లీకి వీరాభిమాని అయిన ఆమె ఎక్కువగా ఆర్సీబీకి సపోర్ట్ చేస్తూ వీడియోలు చేసేది. ప్రతి ఐపీఎల్ సీజన్ కు రకరకాల వీడియోలు చేస్తూ పాపులర్ అయ్యింది. కొంతమంది ఆర్సీబీ ఫ్యాన్స్ కూడా ఈ అమ్మడికి తెగ సపోర్ట్ చేస్తుంటారు. ఇంతవరకూ బాగానేఉంది .. కానీ రీసెంట్ గా ఆమె తన కడుపులో పెరుగుతున్న బిడ్డకు తండ్రి విరాట్ కోహ్లీ అని చెప్పి షాక్ ఇచ్చింది. అంతే కాదు విరాట్ తనకు లవ్ బైట్ ఇచ్చాడు అని కూడా చెప్పుకుంటూ వీడియో చేసింది.

## సీజన్ మధ్యలో

# బరిలోకి దిగుతా

### కెప్టెన్ ప్యాట్ కమిన్స్ వెల్లడి

ఐపీఎల్ 2026 సీజన్ ప్రారంభానికి ముందు సన్‌రైజర్స్ హైదరాబాద్ అభిమానులకు ఆ జట్టు కెప్టెన్ ప్యాట్ కమిన్స్ గుడ్ న్యూస్ చెప్పాడు. వెన్ను గాయంతో బాధపడుతున్న తాను వేగంగా కోలుకుంటున్నానని, సీజన్ మధ్యలో బరిలోకి దిగుతానని తెలిపాడు. ఇంగ్లండ్‌తో యాషెస్ సిరీస్ సందర్భంగా వెన్ను గాయానికి గురైన ప్యాట్ కమిన్స్.. అప్పటి నుంచి ఆటకు దూరంగా ఉన్న సంగతి తెలిసిందే. ఈ గాయం కారణంగానే అతను ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 కూడా ఆడలేదు. ఐపీఎల్ 2026 సీజన్ ఆరంభ మ్యాచ్‌లకు కూడా ప్యాట్ కమిన్స్ దూరమయ్యాడు. అతని గైర్హాజరీలో సన్‌రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్సీ బాధ్యతలను ఇషాన్ కిషన్‌కు అప్పగించారు. గాయంతో ఆరంభ మ్యాచ్‌లకు దూరమైనా.. ప్యాట్ కమిన్స్ బుధవారం సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుతో కలిసాడు. గాయంతో ఇబ్బంది పడుతున్నా జట్టుతో కలిసి అతను ప్రయాణించనున్నాడు. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో బుధవారం జరిగిన ప్రాక్టీస్ సెషన్‌లో కమిన్స్ పాల్గొన్నాడు. వార్మప్‌లు, ఫీల్డింగ్, క్యాచ్‌లు ప్రాక్టీస్ చేశాడు. తక్కువ రనప్‌తో ఖాళీ నెట్స్‌లో కొన్ని బంతులు కూడా బౌలింగ్ చేశాడు.తాజాగా టీమ్ సోషల్ మీడియా టీమ్‌తో మాట్లాడిన కమిన్స్.. తాను కోలుకుంటున్నానని.. సీజన్ మధ్యలో జట్టుకు అందుబాటులోకి వస్తానని చెప్పాడు. 'నేను వెన్ను గాయం నుంచి వేగంగా కోలుకుంటున్నా. ప్రస్తుతం నేను బాగానే ఉన్నా. చిన్నగా నెట్స్‌లో బౌలింగ్ కూడా చేయగలుగుతున్నా. ఐపీఎల్ త్వరలోనే ప్రారంభం కానుంది. కానీ నేను ఆరంభ మ్యాచ్‌లు ఆడలేకపోతున్నా.టోర్నీ మధ్యలో జట్టులోకి వచ్చే అవకాశం ఉంది. అంతా అనుకున్నట్లు జరిగితే నేను టోర్నీ రెండో భాగం, ఫైనల్స్‌లో మైదానంలోకి దిగుతాను' అని కమిన్స్ తెలిపాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా తొలి మ్యాచ్ చిన్నస్వామి స్టేడియం వేదికగా శనివారం(మార్చి 28న) రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్సీబీ), సన్‌రైజర్స్ హైదరాబాద్ మధ్య తొలి మ్యాచ్ జరగనున్న సంగతి తెలిసిందే.








అక్షరకలం
తెలుగు దినపత్రిక

# సినిమా

CINEMA




# సితార ఎంటర్‌టైనర్‌లో నితిన్

చాలా కాలంగా సరైన బ్రేక్ కోసం ఎదురుచూస్తున్న టాలీవుడ్ యంగ్ హీరోల్లో ఒకరు నితిన్. హిట్టు, ఫ్లాపులతో సంబంధం లేకుండా సినిమాలు చేస్తున్న నితిన్ తాజాగా కొత్త ప్రాజెక్టును రివీల్ చేశాడు. సోమవారం నితిన్ కు పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ మేకర్స్ ఈ కొత్త సినిమాను ప్రకటించారు. టాలీవుడ్ లీడింగ్ ప్రొడ్యూసర్ సూర్య దేవర నాగవంశీ సితార ఎంటర్‌టైన్ మెంట్స్‌పై ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. ప్రొడక్షన్ నంబర్ 43గా రాబోతున్న ఈ చిత్రాన్ని డైరెక్ట్ చేయబోయేది ఎవరనేది క్లారిటీ రావాల్సి ఉంది. స్టైలిష్ లుక్‌లో ఉన్న నితిన్ తాజా స్టిల్‌లో కనిపిస్తుండగా.. ఇంతకీ ఈ మూవీ ఎలాంటి స్టోరీతో రాబోతుంది. హీరోయిన్, ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణులు ఎవరనే దానిపై రానున్న రోజుల్లో క్లారిటీ ఇవ్వనున్నారు మేకర్స్. నితిన్ నటించిన ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్, రాబిన్ హుడ్, తమ్ముడు చిత్రాలు బాక్సాఫీస్ వద్ద మూవీ లవర్స్‌ను నిరాశపరిచాయి. ఈ నేపథ్యంలో ఈ సారి ఎలాగైనా మంచి హిట్ కొట్టాలని చూస్తున్నాడు నితిన్.

## చిరుతో మరోమారు

# బాబీ సినిమా

మన శంకర వరప్రసాద్ గారు అనే చిత్రంతో మంచి హిట్ కొట్టిన చిరంజీవి ఇప్పుడు మరో భారీ ప్రాజెక్ట్‌తో అభిమానులను అలరించేందుకు సిద్ధమవుతున్నారు. ఈ చిత్రం తన కెరీర్‌లో 158వ చిత్రంగా రూపొందుతుంది. ఈ చిత్రాన్ని గతంలో 'వాల్తేరు వీరయ్య'తో బాక్సాఫీస్ వద్ద సెన్సేషన్ సృష్టించిన దర్శకుడు కేఎస్ రవీంద్ర (బాబీ) తెరకెక్కిస్తున్నారు. ఈ హిట్ కాంబినేషన్ మళ్లీ రిపీట్ అవుతుండటంతో సినిమాపై అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. 'వాల్తేరు వీరయ్య' తర్వాత బాబీ మెగాస్టార్‌ను మరింత పవర్‌ఫుల్‌గా చూపించబోతున్నారని సినీ వర్గాల్లో చర్చ నడుస్తోంది.తాజా సమాచారం ప్రకారం, ఈ క్రేజీ ప్రాజెక్ట్ రెగ్యులర్ షూటింగ్ ఏప్రిల్ 20, 2026 నుంచి ప్రారంభం కానుంది. ఇప్పటికే ప్రీ–ప్రొడక్షన్ పనులు పూర్తయ్యాయి. బెంగాల్ బ్యాక్‌డ్రాప్‌లో తండ్రీకూతుళ్ల భావోద్వేగాలతో కూడిన మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఈ కథను రూపొందించినట్లు సమాచారం. ఈ సినిమాను వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ కేవీఎన్ ప్రొడక్షన్స్ అత్యంత భారీ బ్జడెట్‌తో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది. టాలీవుడ్ మాత్రమే కాకుండా ఇతర ఇండస్ట్రీల నుంచి కూడా ప్రముఖ నటులను ఎంపిక చేస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి.సినిమా కాస్టింగ్ విషయంలో కూడా ఆసక్తికర విషయాలు బయటకు వస్తున్నాయి. మెగాస్టార్‌కు భార్య పాత్రలో నేషనల్ అవార్డ్ విన్నర్ ప్రియమణి నటించనున్నట్లు తెలుస్తోంది. కూతురు పాత్రలో 'కన్నప్ప' ఫేమ్ ప్రీతి ముకుందన్ ఎంపికైనట్లు సమాచారం.





అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# మహిళల ఆర్థికాభివృద్ధికి 'మహాలక్ష్మి' భరోసా

జిల్లాలో రూ. 340 కోట్ల ఆదా

నల్గొండ కలెక్టర్ చంద్రశేఖర్ వెల్లడి

2023 డిసెంబర్ నుండి ఇప్పటివరకు 290 కోట్ల మంది మహిళల ఉచిత ప్రయాణం

ఆదా అయిన సొమ్మును కుటుంబ అవసరాలకు వినియోగిస్తున్న మహిళలు

త్వరలో అమలులోకి రానున్న 'ఇందిరమ్మ బీమా' పథకం

సన్నబియ్యం పంపిణీ, బ్యాంకు రుణాలు వంటి సంక్షేమ పథకాలపై అవగాహన





ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం

ఉచిత బస్సు పథకం మహిళల ఆర్థిక, సామాజిక భద్రతకు, స్వావలంబనకు భరోసా, బలమైన అడుగు అని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం నల్గొండ ఆర్టీసీ బస్టాండ్ లో మహాలక్ష్మి పథకంలో భాగంగా ఉచిత బస్సులో పదివేల కోట్ల ఆదా చేసిన సందర్భంగా ప్రయాణించిన మహిళలకు నిర్వహించిన సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లాలో మహిళల కు అమలు చేస్తున్న ఉచిత బస్సు పథకం వల్ల భారీ స్థాయిలో ఆర్థిక ఆదా జరిగిందని తెలిపారు. 2023 డిసెంబర్లో ప్రారంభమైన ఈ పథకం ద్వారా 290 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణం చేశారని, మహిళలు, విద్యార్థులు కలిసి సుమారు రూ 10 వేల కోట్ల మేర ఆదా చేసుకున్నారని తెలిపారు. జిల్లా స్థాయిలోనే సుమారు రూ. 340 కోట్ల వరకు ఆదా జరగడం విశేషమని అన్నారు. ఈ పథకం వల్ల మహిళలు తమ రోజువారీ ప్రయాణ ఖర్చులను ఆదా చేసుకుని ఆ డబ్బును కుటుంబ అవసరాలు, విద్య, ఆరోగ్యంపై వినియోగిస్తున్నారని కలెక్టర్ వివరించారు. ఉచిత బస్సు సదుపాయం మహిళల ఆర్థిక భద్రతకు పునాది వేస్తోందని చెప్పారు. ప్రభుత్వం మహిళల అభివృద్ధి కి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళలకు వ్యాపార అవకాశాలు కల్పిస్తున్నామని, బ్యాంకు రుణాల ద్వారా ఆర్థికంగా బలోపేతం చేస్తున్నామని అన్నారు. అదే విధంగా ఉల్లాస్ కార్యక్రమం ద్వారా మహిళలకు విద్యా శిక్షణ అందించి పరీక్షలు నిర్వహించామని, మహిళల్లో చదువు పట్ల చైతన్యం పెరుగుతుండటం ఆనందకరమని పేర్కొన్నారు. ఆరోగ్యలక్ష్మి పథకం ద్వారా పిల్లలకు పౌష్టికాహారం అందిస్తున్నామని, మహిళా రైతులకు రైతు బీమా, పింఛన్లు వంటి ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని చెప్పారు. త్వరలో అమలు కానున్న ఇందిరమ్మ బీమా పథకాన్ని కూడా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రేషన్ కార్డుల ద్వారా ప్రతి ఇంటికి సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. జిల్లా మంత్రి చొరవతో ప్రజాప్రతినిధులందరూ కలిసి జిల్లా అభివృద్ధి కోసం కృషి చేస్తున్నామని కలెక్టర్ స్పష్టం చేశారు. మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలు బస్సుల్లో ప్రయాణించి సుమారు రూ. 10 వేల కోట్ల ఆదా సాధించారని చెప్పారు. ఈ పథకం వల్ల మహిళలు నెలకు సగటున రూ. 5,000 వరకు ఆదా చేసుకుంటున్నారని తెలిపారు. ఆర్టీసీ సదుపాయాల మెరుగుదల కోసం మంత్రి అవసరమైన ప్లాట్‌ఫామ్‌లు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని వెల్లడించారు. అనంతరం మహాలక్ష్మి ఉచితబస్సులో ప్రతిరోజు ప్రయాణించే నలుగురు మహిళలను జిల్లా కలెక్టర్ సన్మానించారు. ఈ సందర్భంగా ప్రయాణికురాలు కల్పన మాట్లాడుతూ, ఉచిత బస్సు పథకం మహిళలకు ప్రభుత్వం ఇచ్చిన గొప్ప గౌరవమని అన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి ఆసుపత్రులు, ఉద్యోగాలు, చిన్న వ్యాపారాల కోసం ప్రయాణించే మహిళలకు ఇది ఎంతో ఉపయుక్తంగా ఉందని తెలిపారు. బస్సు చార్జీల ఆదా కుటుంబ అవసరాలకు ఉపయోగపడుతుందని, ఈ పథకం కుటుంబాభివృద్ధికి దోహదం చేస్తోందని పేర్కొన్నారు. ఆర్టీసీ రీజనల్ మేనేజర్ జాన్ రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి. జిల్లా మహిళా సంక్షేమ అధికారి కృష్ణవేణి, సిడిపిఓ హరిత, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, డిపో మేనేజర్ రమణ హుస్సేన్, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, కార్పొరేటర్లు, ప్రయాణికులు పాల్గొన్నారు.

## శాంతిభద్రతల పరిరక్షణలో అలసత్వం వద్దు

నల్గొండ ఎస్పీ శరత్ చంద్ర పవార్

చింతపల్లి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పీ



అక్షరకలం దేవరకొండ

శాంతిభద్రతల పరిరక్షణలో అలసత్వం వహించవద్దని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ పోలీస్ అధికారులను ఆదేశించారు. దేవరకొండ సబ్ డివిజన్ పరిధిలోని చింతపల్లి పోలీస్ స్టేషన్ ను మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ రికార్డులు, సిబ్బంది పనితీరును సమగ్రంగా పరిశీలించారు. స్టేషన్‌లోని రిసెప్షన్, ఉమెన్ హెల్ప్ డెస్క్, లాకప్, ఎస్.హెచ్.ఓ గదిని పరిశీలించిన ఎస్పీ బాధితుల పట్ల తక్షణ స్పందన చూపాలని సిబ్బందికి సూచించారు. పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన విచారణ పూర్తి చేసి, నిందితులకు చట్ట ప్రకారం శిక్ష పడేలా పక్కా ఆధారాలతో చార్జ్ షీట్లు దాఖలు చేయాలన్నారు. గ్రామ పోలీస్ అధికారులు ప్రతిరోజూ గ్రామాలను సందర్శించి ప్రజలతో మమేకం కావాలని, బ్లూ కోల్ట్స్, పెట్రో కార్ సిబ్బంది డయల్ 100 కాల్స్ రాగానే నిమిషాల్లో ఘటనా స్థలానికి చేరుకోవాలని స్పష్టం చేశారు. ఈ తనిఖీ కార్యక్రమంలో దేవరకొండ డీఎస్పీ శ్రీనివాసరావు, నాంపల్లి సీఐ రాజు, చింతపల్లి ఎస్సై రామమూర్తి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## భవాని నగర్ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి



అక్షరకలం కోదాడ

కోదాడ పట్టణంలోని 19 వ వార్డు భవాని నగర్ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని స్థానిక కౌన్సిలర్ కొల్లా కోటిరెడ్డి అన్నారు. మంగళవారం విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో ఇటీవల కోదాడ పబ్లిక్ క్లబ్ ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన కార్యదర్శి పోటు రంగారావు, సంయుక్త కార్యదర్శి కోటమర్తి విద్యాసాగర్ రావులతో పాటు, శ్రీ వరసిద్ధి వినాయక ఆలయ కమిటీ నూతన అధ్యక్షులు ముంద్ర రామారావు, కార్యదర్శి డి. హాజీ నాయక్ లను రిటైర్డ్ ఉద్యోగులు, వ్యాపారస్తులు, వార్డు పెద్దలు శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ కోటిరెడ్డి మాట్లాడుతూ వార్డులోని ప్రముఖులు ఉన్నత పదవులు చేపట్టడం గర్వకారణమన్నారు. వార్డుని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు సహాయ, సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీరారెడ్డి,వెంకటేశ్వర రెడ్డి, నలజాల శ్రీనివాసరావు, తమ్మనబోయిన వీరబాబు, దేగ శ్రీధర్, తిగుళ్ల నాగేశ్వరరావు,పంతంగి నరేష్, దిరిశాల కోటేశ్వరరావు, మారెళ్ళ వెంకటరెడ్డి, రిటైర్డ్ ఎస్సై పులి వెంకటేశ్వర్లు, వాకా సుదర్శన్ రెడ్డి, చిగురుపాటి వరప్రసాద్,తాళ్ల అశోక్, కలగట్ల బ్రహ్మారెడ్డి,గుండపునేని వేణు, సత్యనారాయణ రెడ్డి, కొనకంచి నాగేశ్వరరావు, వీరేపల్లి రామారావు, తదితరులు పాల్గొన్నారు.

## ఎప్రిల్ మాసంలోనే మూడు నెలల రేషన్ పంపిణీ

అదనపు కలెక్టర్ వెంకారెడ్డి

అక్షరకలం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎప్రిల్ ఒకటి నుంచి మూడు నెలల రేషన్ ను ఒకేసారి పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ వెంకారెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. రేషన్ లబ్ధిదారులు రేషన్ షాపుల నుండి మూడు నెలల బియ్యం కోటాను ఏప్రిల్ మాసంలోనే పొందాలని ఆయన సూచించారు. రేషన్ లబ్ధిదారులు అందుకు అనుగుణంగా సంచులు, రవాణా సౌకర్యం ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. జిల్లాలో ఉన్నటువంటి 2,50,789 రేషన్ కార్డుల్లోని 7,91,142 మంది యూనిట్లకుగాను 15,031.035 మెట్రిక్ టన్నుల బియ్యం కేటాయించినట్లు ఆయన తెలిపారు. అనంతరం, అదనపు కలెక్టర్ (పౌరసరఫరాలు) వెంకా రెడ్డి వలిగొండ మండలంలోని గన్నీబ్యాగుల గోదాము, బఫర్ గోదాము, పెట్రోల్ బంకు, మరియు వాసవి రైస్ మిల్ లను సివిల్ సప్లై అధికారులతో కలిసి తనిఖీ చేసారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై జిల్లా అధికారి రోజా రాణి, డిప్యూటీ తహశీల్దార్ బాలమణి, మార్కెటింగ్ మేనేజర్ తదితరులు పాల్గొన్నారు





# నిరుపయోగంగా 'ఈ-పంచాయతీ'

వెక్కిరిస్తున్న అధికార యంత్రాంగం

అటకెక్కిన డిజిటల్ సేవలు

తాటికోల్ కార్యాలయానికి మోక్షమెప్పుడు.?

ప్రజల ఇబ్బందులు పట్టవా?

బీజేపీ నేత పబ్బు సైదులు నిలదీత



అక్షరకలం దేవరకొండ

ప్రభుత్వం లక్షల రూపాయల ప్రజా ధనాన్ని వెచ్చించి నిర్మించిన భవనాలు అధికారుల నిర్లక్ష్యంతో మూలన పడుతున్నాయి. దేవరకొండ మండలం తాటికోల్ గ్రామ పంచాయతీలో నూతనంగా నిర్మించిన 'ఈ-గ్రామ పంచాయతీ' కార్యాలయం ఇందుకు సజీవ సాక్ష్యంగా నిలుస్తోంది. భవనం సర్వాంగ సుందరంగా సిద్ధమైనప్పటికీ, నేటికీ ప్రారంభానికి నోచుకోకపోవడంతో ప్రజలకు అందాల్సిన సేవలు అటకెక్కాయి. గ్రామస్థులకు పాలనను చేరువ చేయడంతో పాటు డిజిటల్ సేవలు అందించాలనే సత్సంకల్పంతో ఈ భవనాన్ని నిర్మించారు. కానీ, నేడు అది కేవలం ఒక ప్రదర్శన వస్తువులా మారిందని బీజేపీ నాయకుడు పబ్బు సైదులు మండిపడ్డారు. మంగళవారం ఆయన స్థానిక నాయకులతో కలిసి నిరుపయోగంగా ఉన్న కార్యాలయాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అధికారుల నిర్లక్ష్యం వల్ల తాటికోల్ ప్రజలు పనుల కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ధృవీకరణ పత్రాల కోసం, ఇతర పంచాయతీ పనుల కోసం వెళ్లినప్పుడు సరైన వసతి లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. సిద్ధంగా ఉన్న భవనాన్ని ప్రారంభించడానికి అధికారులకు ఉన్న అభ్యంతరం ఏమిటి? అని ప్రశ్నించారు. తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి, తాటికోల్ ఈ-పంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభించి సిబ్బందిని అందుబాటులో ఉంచాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో గ్రామ ప్రజలను ఏకం చేసి పంచాయతీ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.



## ప్రభుత్వ భూములను కాపాడాలి.. పంచాయతీ కార్యదర్శికి వినతి

అక్రమ వెంచర్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్

దుగ్యాల గ్రామస్థుల ఆధ్వర్యంలో నిరసన.. ఫ్లెక్సీల ఏర్పాటు

అక్షరకలం దేవరకొండ

పెద్దఅడిచర్లపల్లి మండలం దుగ్యాల గ్రామంలోని ప్రభుత్వ భూములను, ప్రజా అవసరాల కోసం కేటాయించిన స్థలాలను అక్రమార్కుల నుంచి కాపాడాలని డిమాండ్ చేస్తూ దుగ్యాల గ్రామస్థులు మంగళవారం పంచాయతీ కార్యదర్శి మెగావత్ శ్రీనుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ నాయకులు, ప్రజలు కలిసి పంచాయతీ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన 'హనుమాన్ వెంచర్' యాజమాన్యం ప్రభుత్వ నిబంధనలను బేఖాతరు చేస్తోందని గ్రామస్థులు ఆరోపించారు. లేఅవుట్ నిబంధనల ప్రకారం గ్రామ పంచాయతీకి దక్కాల్సిన 10 శాతం వాటా స్థలాన్ని అప్పగించకుండా అక్రమంగా ప్లాట్లు విక్రయిస్తున్నారని, వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామంలోని వివేకానంద యూత్ క్లబ్ స్థలాన్ని కొందరు వ్యక్తులు తప్పుడు పత్రాలు సృష్టించి తమదంటూ కబ్జా చేసే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ ఆస్తులను కాజేసే వారిపై కఠినంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. అనంతరం వివాదాస్పద స్థలంలో ప్రభుత్వ భూమి, అమ్మడం రాదు.. కొనడం రాదు అంటూ ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి నిరసన తెలిపారు. ప్రభుత్వ స్థలాలను ఆక్రమించినా, విక్రయించినా సహించేది లేదని గ్రామస్థులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఎర్ర సైదులు, మాజీ సర్పంచ్ నరసింహ, నరబోయిన నారాయణ, వరికుప్పల గోవర్ధన్, బుర్రి వెంకన్న, ఆడెపు ఇద్దయ్య, రామచంద్రం, అంకులయ్య, ఎర్ర రవి, మండల మల్లయ్య, షేక్ నిరంజన్, ఖమ్మంపాటి వెంకన్న, వివేకానంద యూత్ క్లబ్ ఉపాధ్యక్షులు కోమండ్ల కృష్ణయ్య, ఎర్ర అంజయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# ఘనంగా మహాలక్ష్మి పథకం విజయోత్సవం

## -- మహిళా సాధికారతకు నిదర్శనం





అక్షరకలం యాదాద్రిభువనగిరి

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం (మహాలక్ష్మి) విజయోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ భాస్కర్ రావు మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా మహిళలు ఆదా చేసిన ప్రయాణ ఖర్చు రూ.10,012 కోట్లు దాటడం విశేషమన్నారు. జిల్లాలో మహిళా సంఘాలకు రూ.611 కోట్ల లక్ష్యానికి గాను రూ.632 కోట్ల బ్యాంకు రుణాలు అందించారు. మహిళలు 99 శాతం రుణాలను సకాలంలో చెల్లిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. మహిళా సాధికారతలో భాగంగా జిల్లాలోని ప్రతి మండల సమాఖ్యకు ఒక బస్సు కొనుగోలు చేయడానికి ప్రభుత్వం అనుమతించింది. వీటిని ఆర్టీసీకి అద్దెకు ఇవ్వడం ద్వారా నెలకు రూ.69,500 ఆదాయం ఆయా సమాఖ్యల ఖాతాల్లో జమ అవుతుంది. ఉచిత ప్రయాణం ద్వారా ఆదా అవుతున్న సొమ్మును మహిళలు ఇతర అవసరాల కోసం పొదుపు చేయాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శ్రీవాణి, ఆర్డీవో కృష్ణారెడ్డి, డి.ఆర్.డి.ఓ నాగిరెడ్డి పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# బీసీల హక్కుల కోసం సమరశంఖం:

### ఏప్రిల్ 11న రామచంద్ర యాదవ్ ఆమరణ నిరాహార దీక్ష!

### ప్రభుత్వ మౌనం వీడకుంటే ఉద్యమం ఉగ్రరూపం దాల్చుతుంది

### – బీసీవై పార్టీ పీఏసీ సభ్యుడు తీగల అశోక్ కుమార్ హెచ్చరిక.

అక్షరకలం,చండూరు

బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల హక్కుల సాధనే లక్ష్యంగా భారత చైతన్య యువజన పార్టీ (బీ.సీ.వై) పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తోంది. విజయవాడ 'బీసీ సింహగర్జన' సభలో ప్రతిపాదించిన ఐదు ప్రధాన డిమాండ్లపై--- వెంటనే బీసీ రక్షణ చట్టం అమలు, రాజధానిలో 1000 ఎకరాల కేటాయింపు, సమగ్ర కులగణన, విద్య–ఉద్యోగ–స్థానిక సంస్థల్లో 44% రిజర్వేషన్లు మరియు బీసీ కార్పొరేషన్లకు నిధుల విడుదల--- ప్రభుత్వం 40 రోజులు గడిచినా స్పందించకపోవడంపై బీసీవై పార్టీ తెలంగాణ పొలిటికల్ అఫైర్స్ కమిటీ ( పి.ఏ.సి) సభ్యుడు తీగల అశోక్ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బడుగు బలహీన వర్గాల సామాజిక, రాజకీయ సాధికారత కోసం నిరంతరం శ్రమిస్తున్న జాతీయ అధ్యక్షుడు బోడె రామచంద్ర యాదవ్ ప్రభుత్వ మొండివైఖరికి నిరసనగా ఏప్రిల్ 11న విజయవాడలో చేపట్టబోయే ఆమరణ నిరాహార దీక్ష చారిత్రాత్మకమని, తన ప్రాణాలను పణంగా పెట్టి ఆయన చేస్తున్న ఈ పోరాటానికి కుల సంఘాలు, జేఏసీలు మరియు అన్ని వర్గాల ప్రజలు పార్టీలకు అతీతంగా మద్దతు తెలపాలని పిలుపునిచ్చారు. "ఇప్పుడు కాకపోతే మరెప్పుడు?" అనే నినాదంతో సాగనున్న ఈ ఉద్యమం, ప్రభుత్వం దిగివచ్చే వరకు మరింత ఉగ్రరూపం దాల్చుతుందని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు.



# డీసీసీ కార్యదర్శికి సన్మానం



అక్షర కలం బీబీనగర్

యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ కమిటీ (డిసిసి) జనరల్ సెక్రటరీగా ఎన్నికైన ఎర్రం మనోహర్ ను మంగళవారం బీబీనగర్ టౌన్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఉప్పలంచి శ్రీకాంత్ మరియు యూత్ కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పంజాల వేణు, కాసుల సాయి, పంజాల సందీప్, దేవరుప్పల శ్రీధర్, అస్లాం బసిత్, గోలనకొండ శ్యామ్, యెర్రోలా నాగరాజు, జహంగీర్, తంటం రాజు, నల్లుట్ల సాయి, ఆకుల భరత్ పాల్గొని మనోహర్ కు శుభాకాంక్షలు తెలిపారు.

# బీసీ సబ్ ప్లాన్‌కు చట్టబద్ధత కల్పించాలి

### :రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్

### దేవరకొండలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిరసన

అక్షరకలం దేవరకొండ



ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లోనే బీసీ సబ్ ప్లాన్‌కు చట్టబద్ధత కల్పించాలని సామాజికవేత్త, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం దేవరకొండ పట్టణంలోని చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు:కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు 'కామారెడ్డి బీసీ డిక్లరేషన్' ద్వారా మహాత్మ జ్యోతిబాపూలే పేరుతో బీసీ సబ్ ప్లాన్ చట్టం చేస్తామని హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. ప్రతి ఏటా రూ. 20 వేల కోట్లు కేటాయించి, ఐదేళ్లలో లక్ష కోట్లు బీసీల అభివృద్ధికి ఖర్చు చేస్తామన్న మాట ఇప్పటికీ అమలుకు నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. బడ్జెట్‌లో జనాభా ప్రాతిపదికన కాకుండా కేవలం 3.8% నిధులు మాత్రమే కేటాయించి, అందులోనూ అర శాతానికి మించి ఖర్చు చేయడం లేదని గణాంకాలు చెబుతున్నాయని విమర్శించారు. వెంటనే అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టి బీసీల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి బాటలు వేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పున్న వెంకటేష్ నేత, పున్న బిక్షమయ్య, జక్కుల అంజి యాదవ్, బొమ్ము శ్రీనివాస్ యాదవ్, పొలమోని శేఖర్ గౌడ్, నట్వా సుధాకర్, చెరుకు అంజి గౌడ్, వెంకట్, శివ తదితరులు పాల్గొన్నారు.

# 8, 9, 10 వార్డుల్లో డ్రైనేజీ సమస్యకు పరిష్కారం

### ముమ్మరంగా సాగుతున్న 600 మీటర్ల డ్రైనేజీ పనులు

### సర్పంచ్ గొర్రె యుగేందర్ రెడ్డి వెల్లడి

అక్షరకలం దేవరకొండ

కొండమల్లేపల్లి మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని 8, 9, 10 వార్డుల్లో ఏళ్ల తరబడి వేధిస్తున్న డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతున్నట్లు సర్పంచ్ గొర్రె యుగేందర్ రెడ్డి తెలిపారు. వార్డుల్లో డ్రైనేజీ సమస్యపై ఫిర్యాదులు రావడంతో వెంటనే స్పందించిన సర్పంచ్, వార్డు సభ్యులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాల సమీపం నుండి సుమారు 600 మీటర్ల మేర భారీ డ్రైనేజీ పనులు గత ఐదు రోజులుగా వేగంగా జరుగుతున్నాయని వివరించారు. కొండమల్లేపల్లిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని, వార్డుల్లో ఏ సమస్య ఉన్నా పంచాయతీ దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. పనులను ఉప సర్పంచ్, వార్డు సభ్యులతో కలిసి ఆయన నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పద్మ వెంకటయ్య, వార్డు సభ్యులు బిజిలి లింగం, పర్వతం కొండలు, ఊరే నరేష్, శ్రీను, స్థానిక నివాసితులు పాల్గొన్నారు.

# కుల వివక్ష పాటిస్తే కఠిన చర్యలు తప్పవు

### వీరవెల్లి లో పౌరహక్కుల దినోత్సవం

### డిప్యూటీ తహశీల్దార్ కళ్యాణ్, డివిఎంసి సభ్యులు బర్రె సుదర్శన్

అక్షరకలం యాదాద్రిభువనగిరి





గ్రామాల్లో కులం పేరుతో దూషించడం, వివక్ష చూపడం చట్టం దృష్టిలో నేరమని, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని భువనగిరి డిప్యూటీ తహశీల్దార్ కళ్యాణ్, డివిఎంసి సభ్యులు బర్రె సుదర్శన్ లు అన్నారు. మంగళవారం భువనగిరి మండలం వీర వెల్లి గ్రామంలో ఎస్సీ కాలనీలో జరిగిన పౌర హక్కుల దినోత్సవం లో వారు పాల్గొని మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో కొందరు కులాల పేరుతో వివక్ష చూపెడుతూ మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారన్నారు. భారత రాజ్యాంగం లోని ఆర్టికల్ 14 ప్రకారం కులం పేరుతో దూషించినా, కులం పేరుతో వివక్ష చూపిన వారిపై పోలీసులు కేసులు నమోదు చేస్తారని, జైలుశిక్ష, మరియు జరిమానా కూడా విధిస్తారని వారు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ గ్రామం లోని శివాలయం, రామాలయం వద్ద దళితులు వివక్ష ఎదుర్కొంటున్నారని తెలిసిందన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూస్తామని హామీ ఇచ్చారు. గ్రామస్థులు గ్రామంలో జనావాసాల మధ్య ఉన్న సెల్ టవర్ తొలగించాలని కోరారు. భువనగిరి రూరల్ ఎస్సై-2 శివశంకర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో యువత అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే సహించేది లేదన్నారు. వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. చట్టం దృష్టిలో అందరూ సమానమే అని అన్నారు. ఈ పౌర హక్కుల దినోత్సవం లో బాలల హక్కుల సంఘం నాయకులు కొడారి వెంకటేష్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ బలరాం, హెచ్ డబ్ల్యూ ఓ నాగసైదులు , ఎంపిహెచ్ఓ కవిత, మాజీ ఎంపిటిసి కంచి మల్లయ్య, జీపీఓ అనిల్ కుమార్, ఏఎస్సై సుధాకర్ పంచాయతీ కార్యదర్శి, అంగన్వాడీ టీచర్లు, గ్రామ వార్డు సభ్యులు,రేపాక లక్ష్మయ్య, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహాయంతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు

అక్షరకలం చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో మాజీ ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి 2023 – 2024 సంవత్సరం నిధులతో అంచనా వ్యయం 21. 50 లక్షలతో నారాయణపురం లోని హనుమాన్ టెంపుల్ (బయో డీజిల్), నుండి మురారి శెట్టి బుచ్చి రాముల ఇంటి వరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను మొదలుపెట్టారు.గతంలో 12 లక్షల 50 వేల నిర్మాణము జరిగినది. నేడు 9,00,000 తొమ్మిది లక్షల రూపాయల పనులు జరుగుచున్నవి.గ్రామంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను చేపడుతున్నందున గ్రామ ప్రజలు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,గ్రామ ప్రజలు,తదితరులు,పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే సహాకారంతో గ్రామాల్లో అభివృద్ధి పనులకు శ్రీకారం

యాదాద్రి భువనగిరి అక్షర కలం



కాంగ్రెస్ పార్టీ ద్వారానే గ్రామాల సమగ్ర అభివృద్ధి సాధ్యమౌతుందని భువనగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖా బాబురావు అన్నారు. మంగళవారం భువనగిరి మండల పరిధిలోని బొల్లెపల్లి గ్రామంలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహాకారంతో ఏచ్ఎండీఏ నిధులతో మంజూరైన సిసి రోడ్డు పనులను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే పల్లెలే పట్టుకొమ్మలని అలాంటి పల్లెల్లో అభివృద్ధి పనులను పట్టించుకోకుండా గత బీఆర్ఎస్ పాలనలో నిర్లక్ష్యం చేయడమే కాకుండా గత పది సంవత్సరాలుగా గ్రామ పంచాయితీకి అరకొర నిధులు మంజూరు చేయడం వల్ల అభివృద్ధి జరగడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వ పాలనలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ద్వారా వచ్చిన డబ్బుల ద్వారానే గ్రామాలలో పనులు జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి గడ్డమీద చంద్రకళ వీరస్వామి గౌడ్, రెడ్డి సంఘం అధ్యక్షులు జిట్టా కృష్ణారెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కనుకుంట్ల కొండల్, గుండు కిష్టయ్య, ఇంద్రమ్మ కమిటీ సభ్యులు మాద సత్యనారాయణ, హనుమాన్ యూత్ అధ్యక్షులు బుంగపట్ల రమేష్, మాజీ వార్డ్ సభ్యులు బద్దం సంపత్ రెడ్డి, దాసరి బాల్ కుమార్, గడ్డమీద స్వామి, జిట్ట నర్సిరెడ్డి, పిన్నింటి వెంకటరెడ్డి, అశోక్ రెడ్డి, గంగుల కిష్టయ్య ,పన్నీరు వెంకటేష్, దొడ్డి లలిత, దాసరి లక్ష్మమ్మ, వనం అందమ్మ, బుంగపట్ల పుష్పమ్మ, దొడ్డి మల్లమ్మ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# మహాలక్ష్మి పథకం.. మహిళల ఆర్థిక ప్రగతికి సోపానం

దేవరకొండ డిపో పరిధిలో రూ. 142 కోట్ల ఆదా

ప్రకటించిన ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్



అక్షరకలం దేవరకొండ

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'మహాలక్ష్మి' ఉచిత బస్సు ప్రయాణ పథకం మహిళల జీవితాల్లో వెలుగులు నింపుతోందని దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలునాయక్ అన్నారు. మంగళవారం దేవరకొండ ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో, ఉచిత బస్సు ప్రయాణం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా పదివేల కోట్ల రూపాయల ఆదా అయిన సందర్భంగా నిర్వహించిన విజయోత్సవ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, దేవరకొండ డిపో పరిధిలో మహిళలు రికార్డు స్థాయిలో ఈ పథకాన్ని వినియోగించుకున్నారని తెలిపారు. డిపో పరిధిలో ఇప్పటివరకు 2.64 కోట్ల మహిళా ప్రయాణాలు సాగాయి. దీనివల్ల దేవరకొండ ప్రాంత మహిళలకు సుమారు రూ. 142 కోట్ల ప్రయాణ ఛార్జీలు ఆదా అయ్యాయని వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లోనే ఇచ్చిన మాట ప్రకారం మహాలక్ష్మి పథకాన్ని అమలు చేసిందని ఎమ్మెల్యే గుర్తుచేశారు. "గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాలకు వెళ్లే మహిళలకు, చిన్న వ్యాపారులకు, విద్యార్థినులకు ఈ పథకం ఒక వరంగా మారింది. ఆదా అయిన సొమ్మును మహిళలు తమ కుటుంబ అవసరాలకు, పిల్లల చదువులకు వినియోగించుకుం టున్నారు," అని ఆయన పేర్కొన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసమే ఈ విప్లవాత్మక నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. పథకం ద్వారా లబ్ధి పొంది, నిత్యం బస్సుల్లో ప్రయాణించే పలువురు మహిళలను ఎమ్మెల్యే ఈ సందర్భంగా శాలువాతో ఘనంగా సత్కరించారు. భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ పథకాలతో ప్రజల వద్దకు వస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పున్న శైలజ వెంకటేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమునా మాధవరెడ్డి, నల్గొండ ఆర్.ఎం. భీంరెడ్డి, డీఎం విజయ కుమారి, వార్డు కౌన్సిలర్ గాజుల సావిత్రి, ఆర్టీసీ సిబ్బంది మరియు పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

# దోపిడీ దారుల నోట నీతులు హాస్యాస్పదం : ప్రభుత్వ విప్ వేముల వీరేశం

అక్షర కలం ; నకిరేకల్ నియోజకవర్గం

తెలంగాణ శాసనసభ వేదికగా అధికార కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష టిఆర్ఎస్ మధ్య మైనింగ్ వివాదం ముదిరింది. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లక్ష్యంగా మాజీ మంత్రులు హరీష్ రావు, కేటీఆర్ చేస్తున్న ఆరోపణలపై ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మంగళవారం తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ నేతలు సభలో పచ్చి అబద్ధాలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కుటుంబానికి చెందిన సంస్థగా ప్రచారం పొందుతున్న రాఘవ కంపెనీ పై వస్తున్న ఆరోపణలను వీరేశం కొట్టిపారేశారు. రాఘవ పేరుతో ఎక్కడైనా మైనింగ్ లేదు ఉంటే దమ్ముంటే నిరూపించాలని




అని అన్నారు. ఆధారాలు లేకుండా ఒక మంత్రిని పై ఆరోపణలు చేయడం రాజకీయ దిగదారుడు తనమని ఆయన సవాల్ విసిరారు. టిఆర్ఎస్ హయాంలో రాష్ట్ర సహజ వనరుల దోపిడీ జరిగిందని వీరేశం ఆరోపించారు. టిఆర్ఎస్ నేతలు భూమి, ఇసుక, బొగ్గు, మూడు వనరులను విచ్చలవిడిగా దోచుకున్నారని, ఇప్పుడు అవే నోర్లతో దోపిడీ అనే పదాన్ని వాడడం ఆశాస్పదమని ఎద్దేవ చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని డ్యూటీ చేసిన వారే నేడు నీతులు చెప్పడం ప్రజలను తప్పుదోవ పట్టించడమే అని ఆయన విమర్శించారు. నిరాధారమైన వ్యక్తిగత విమర్శలతో సభా సమయాన్ని వృధా చేస్తున్న హరీష్ రావు కేటీఆర్ లను వెంటనే మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి , రాష్ట్ర ప్రజలకు క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. తప్పుడు ప్రచారాలను కప్పిపుచ్చుకోవడానికి అసత్యాలను నిజాలుగా నమ్మించే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు...

# కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

వాతావరణంలో మార్పులతో ఆందోళనలో రైతులు

రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బోల్లు ప్రసాద్

అక్షరకలం కోదాడ

ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఉపాధ్యక్షులు బోల్లు ప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని తమ్మరలో ఆయన రబి సీజన్లో ధాన్యం పండించి ఆరబోసుకున్న రైతుల ధాన్యాన్ని పరిశీలించి మాట్లాడారు. వరి పంట కోతలు ప్రారంభమై పది రోజులు గడుస్తున్నా నేటి వరకు అధికారులు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకుండా ఇబ్బందులకు గురి చేయడం సరికాదన్నారు. వర్షాలు



వాతావరణం అనుకూలంగా లేనందున రైతులు ఇబ్బందులు పడకుండా అత్యవసరంగా ధాన్యాన్ని కొనుగోలు చేసి వెంటనే మిల్లులోకి తరలించాలన్నారు. అదేవిధంగా కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్ పట్టాలను అందుబాటులో ఉంచడంతోపాటు, సెంటర్లలో మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట రైతులు వీరేపల్లి కృష్ణమూర్తి, కనగాల రవి, వెంకటేశ్వర్లు, సైదులు రైతు కూలీలు పాల్గొన్నారు.

# "అంటరానితనం లేని" సమాజమే లక్ష్యం

జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్

దాడులు చేస్తే దండనే.. వివక్షపై ఉక్కుపాదం

విజిలెన్స్ కమిటీకి కలెక్టర్ చంద్రశేఖర్ దిశానిర్దేశం

బాధితులకు అండగా జిల్లా యంత్రాంగం

ఆకృత్యాల నివారణకు నూతన కమిటీ సభ్యులు చురుగ్గా పనిచేయాలని కలెక్టర్ ఆదేశం

వివక్ష చూపితే కఠిన చర్యలు

60 రోజుల్లోనే కేసుల విచారణ పూర్తి

ఎస్పీ శరత్ చంద్ర పవార్

ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం








షెడ్యూల్డ్ కులాలు, తెగల వారి సమస్యల పరిష్కారానికి ఎస్సి, ఎస్టీ జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ఎస్సి, ఎస్టి అట్రాసిటీ కేసుల జిల్లా స్థాయి విజిలెన్స్ ,మానిటరింగ్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సి, ఎస్టి లపై దాడులతో పాటు, అస్పృశ్యత నివారణకు కేంద్ర ప్రభుత్వం 1989 లోనే చట్టం తీసుకువచ్చిందని, అనంతరం దానికి కొనసాగింపుగా వివిధ రకాల చట్టాలను చేస్తూ ఎస్సీ, ఎస్టీల హక్కుల పరిరక్షణకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగానే జిల్లాలో ఎస్సీ, ఎస్టీలపై జరిగిన ఆకృత్యాల కేసుల సమీక్ష, నివారణకు జిల్లా స్థాయిలో విజిలెన్స్ మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని, నూతనంగా ఎంపికైన ఎస్సీ, ఎస్టి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు జిల్లాలో ఎస్సీ, ఎస్టి ల పై ఆకృత్యాల నివారణకు కృషి చేయాలని, అలాగే వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఎవరైనా ఎస్సీ, ఎస్టీల పై దాడులు చేస్తే ఎలాంటి సెక్షన్ల కింద కేసులు నమోదవుతాయో, చట్ట ప్రకారం నమోదు చేసే కేసుల వివరాలు, అలాగే దాడులలో నష్టపోయిన వారికి చెల్లించే నష్టపరిహారం, కేసుల సమీక్ష, తదిత అంశాలన్నింటిని కూలంకషంగా సభ్యులకు వివరించారు. అధికారులతో పాటు, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు జిల్లాలో క్షేత్రస్థాయిలో పర్యటించి ఎస్సీ, ఎస్టీల పై దాడుల నివారణతో పాటు, చట్టాలు, అంటరానితనం, నిర్మూలనపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. అలాగే గ్రామాలలో ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించి వారికి సత్వర న్యాయం చేకూర్చే విధంగా జిల్లా యంత్రాంగం దృష్టికి సమస్యలను తీసుకురావాలని కోరారు. నూతనంగా ఎన్నికైన జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులకు గుర్తింపు కార్డులు జారీ చేస్తామని అయన తెలిపారు.

## నా దృష్టికి తీసుకురండి...

జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ చట్ట ప్రకారం ఎవరిపైనా వివక్షత అన్నది చూపించకూడదని, అలా వివక్షత చూపించిన వారిపై కేసులు నమోదవుతాయని, ప్రత్యేకించి ఎస్సీ, ఎస్టీ ల పై దాడులను నివారించేందుకుగాను ఎస్సీ, ఎస్టీ లపై దాడుల కేసులు తమ దృష్టికి వచ్చిన వెంటనే కేసులు నమోదు చేస్తున్నామని, 60 రోజుల్లో విచారణ పూర్తి చేసి నివేదిక సమర్పిస్తున్నట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ లపై దాడుల కేసుల విషయంలో సాక్షాలు, ఆధారాల బలంగా ఉన్నచోట దాడులకు పాల్పడ్డ వారిపై శిక్షలు పడిన సందర్భాలు చాలా ఉన్నట్లు వెల్లడించారు. ప్రతినెల చివరి పని దినం రోజున పౌరహక్కుల దినాన్ని నిర్వహించి ఎస్సీ, ఎస్టీలపై దాడుల నివారణ, అంటరానితనం నివారణ పై అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. ఎక్కడైనా ఎస్సీ, ఎస్టీ ల పై దాడులు దాడులు జరిగితే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. ముఖ్యంగా దేవాలయ ప్రవేశం లేకపోవడం, దేవదాసి వ్యవస్థ, అంటరానితనం లాంటి సమస్యలను తమ దృష్టికి తీసుకు వస్తే తగిన విధంగా చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు.

## సత్వర న్యాయం జరిగేలా చూడండి...

జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులుగా నూతనంగా ఎంపికైన సభ్యులు బెజ్జం సైదులు, మల్లేష్ కుమార్, అనిత కుమారి, శ్రీనివాస్, భాస్కర్ నాయక్, భీరంపల్లి సైదులు, ధనలక్ష్మి లు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీల కేసుల విషయంలో సత్వర న్యాయం జరిగేలా చూడాలని, సమాజంలో ఇంకా అక్కడక్కడ ఎస్సీల పట్ల చిన్నచూపు చూస్తున్నారని, ఎస్సీల సమస్యలను పట్టించుకోవాలని, అలాగే ఎస్సీ, ఎస్టీ దాడుల కేసులలో తక్షణమే చర్యలు తీసుకునేలా చూడాలని, గ్రామాలలో కొన్ని కేసులు పోలీస్ స్టేషన్ వరకు కూడా రానివ్వకుండా చూస్తున్నారని, ప్రభుత్వం తరఫున ఎస్సీ, ఎస్టీలలో భరోసా కల్పించేలా చర్యలు తీసుకోవాలని, గ్రామాలలో ఈ విషయాల పట్ల తెలియని వారికి అవగాహన కల్పించాలని, ఎస్సీ, ఎస్టీల పై దాడులు జరగకుండా చూడాలని, ఎస్సీ, ఎస్టీ కాలనీలలో రహదారులు, మురికి కాల్వలు సరిగా లేవని, ఎస్సీ కుటుంబాలకు ఇప్పటికీ సరైన టాయిలెట్ సౌకర్యం లేవని సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ శశికళ, ఆర్డీవోలు, డిఎస్పీలు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# ఆపదకాలంలో ఆసరాకు సబ్సిడీపై పశుగ్రాస విత్తనాలు సిద్ధం

వేసవిలో పశుగ్రాస కొరత అధిగమించడానికి పశు పోషకులకు మంచి అవకాశం .. ఎడి డాక్టర్ పెంటయ్య

అక్షరకలం కోదాడ



కోదాడ పట్టణం ప్రాంతీయ పశువైద్యశాలలో సబ్సిడీ పై పశు గ్రాస విత్తనాల ఉపయోగం పై పశుపోషకులకు అవగాహన కల్పించిన అసిస్టెంట్ డైరెక్టర్ డా. పి. పెంటయ్య. వేసవి వస్తుందంటేనే పశుపోషకుల గుండెల్లో భయం మొదలవుతుంది. భగ భగ మండే ఎండలతో పోటీగా మండే గడ్డి ధరలకు, గడ్డి కొనలేక , పశువుల్ని బైట తోలి మేపడానికి పచ్చిక లేక, ఎండ తాకిడి ఒక వైపు రోడ్డు ప్రమాదాలు, కరెంట్ తీగలు నీరు నిండిన బావులు ఒక వైపు పశువుల ప్రాణాలు తీయడానికి సిద్ధంగా ఉండడమే భయానికి కారణం. ఇలాంటి విపత్కర పరిస్థితులను అధిగమించడానికి పంట కోయగానే భూమి వనరులు ఉన్న పశుపోషకులు గడ్డి జొన్న పెంచుకొని వేసవిలో గడ్డికొరత అధిగమించడానికి ప్రభుత్వం 75 శాతం సబ్సిడీతో పశుగ్రాస విత్తనాలను పశువైద్యశాలల్లో పంపిణీకి సిద్ధంగా ఉంచింది అన్నారు. ప్రస్తుతం పంట కోతలు మొదలవుతున్నందున, వరి చేలు కోయగానే అదే తడిలో గడ్డి జొన్నలు చల్లుకునట్లయితే అదే తేమతో గడ్డి జొన్న మొలుస్తాయని అవసరాన్ని బట్టి 10 రోజులకి ఒకసారి నీటి తడి అందిస్తే 45 రోజుల్లో మొదటి కోత వస్తుందని అన్నారు. ఆ పై ప్రతీ పదిరోజులకు ఒక సారి నీరు పెడుతూ కొద్దిగా పశువుల ఎరువు వేసినచో 20 రోజులకి ఒక కోత చొప్పున ఎకరాకి 20 నుండి 25 టన్నుల మేలైన పచ్చి పశుగ్రాసం వస్తుందని అన్నారు. అన్ని కాలాలను తట్టుకొని పెరిగే ఈ గడ్డి జొన్న భూమి ఉన్న రైతులతో పాటు భూమిలేనివారు కౌలు భూమిలో కూడా వేసుకోవచ్చని గడ్డి కొనడం కంటే పెంచిన ఖర్చు చాలా తక్కువని సూచించారు. పశువులు లేకుండా భూమి ఉండి నీటి వసతి ఉన్న రైతులు ఈ గడ్డిని పెంచి గడ్డి కత్తిరించే యంత్రం తో ముక్కలుగా పట్టి పాతిక కిలోల సంచుల్లో నింపి ఒక్క సంచి యాబది రూపాయలకు పశువుల రైతులకు విక్రయించుకోవచ్చు అన్నారు. అలా ఒక ఎకరం గడ్డితో తక్కువలో తక్కువ వేల రూపాయల ఆదాయం వస్తుందని అన్నారు. ఇక ఈ గడ్డి సంచులను పట్టణం లో లేదా గ్రామాల్లో ఒకటి రెండు పశువులు ఉన్నవారు రోజుకి ఒక బస్తా గడ్డి ఒక కిలో దాణా వేసుకుంటే నెలకి 2 వేల నుండి 2 వేల అయిదు వందలతో ఖర్చు తగ్గి పాలు పెరిగి మంచి లాభాలు పొందవచ్చు అన్నారు. రైతులు ఆలస్యం చేయకుండా గడ్డిజొన్న సాగుచేసుకోవాలని అన్నారు. పశువుకి ఆరోగ్యం, పాలదిగుబడి పుష్కలం, రైతుకేమో అదనపు ఆదాయం పశోషకులకేమో ఖర్చు తగ్గి లాభాలను పెంచే పచ్చి పశుగ్రాసాన్ని ప్రతి ఒక్కరూ వేసుకోవాలని సూచించారు. 5 కిలోల ప్యాకింగ్ తో ఉన్న గడ్డి జొన్నలు అసలు ధర కాగా. రూ 435 కాగా సబ్సిడీ పోను. రూ 109 అందివ్వడం జరిగిందని చెబుతూ గడ్డిజొన్నలకు వచ్చే రైతులు ఆధార్ కార్డు, చరవాణి నెంబరు తీసుకు రావాలని, ఈరోజు వివరాలను అదే రోజు భారత్ పశుదాన్ అప్ లో అప్ లోడ్ చేయడం జరుగుతుందని తెలిపారు. పశు పోషకుల అవగాహనా కార్యక్రమములో కోదాడ మండల పశు వైద్యాధికారి డా. బుక్యా మధు, సిబ్బంది రాజు, సాగర్, రాజేష్ వివిధ మండలాల పశుపోషకులు పాల్గొన్నారు.

# గ్రీన్ ఫీల్డ్ హైవే ను సందర్శించిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

వైరా మండలం గ్రీన్ ఫీల్డ్ హైవే ను చీనా× ప్రాజెక్టు మేనేజర్ దివ్య తో కలిసి పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పరిశీలించారు. త్వరలో గ్రీన్ ఫీల్డ్ హైవేప్రారంభమవుతున్న నేపథ్యంలో సోమవరం గ్రామం నుంచి వైరా పట్టణం రింగ్ రోడ్డు వరకు రోడ్డు విస్తరణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆర్ అండ్ బి అధికారులకు సూచించారు. ప్రమాద సూచికలు ఏర్పాటు చేయాలన్నారు. వైరా రింగ్ రోడ్ సెంటర్ నందు రోడ్డు ఆక్రమణలను తొలగించి ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూడాలన్నారు. వాహనదారులు రోడ్డు ప్రమాదాల పట్ల అప్రమత్తంగాఉండాలని, వాహనదారులు సీట్ బెల్ట్ ,హెల్మెట్లు ధరించాలని,మైనర్లకు వాహనాలుఇవ్వరాదని, మద్యం సేవించి డ్రైవ్ చేయవద్దని సూచించారు. కార్యక్రమంలో వైరా ఏసీపీ సారంగపాణి, సిఐ వెంకటప్రసాద్, ఎస్సైలు పాల్గొన్నారు.



# సర్ విజయవంతానికి రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలి.

## జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



యాదాద్రి భువనగిరి అక్షర కలం

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ ఐ ఆర్) మ్యాపింగ్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయడానికి జిల్లాలోని రాజకీయ పార్టీల ప్రతినిధులు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి కోరారు. మంగళవారం మినీ మీటింగ్ హాల్ లో ఎస్ఐఆర్ ప్రక్రియ పై జిల్లా కలెక్టర్, రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి తో పాటు గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, జిల్లాలో ఎస్ ఐ ఆర్ మ్యాపింగ్ ప్రక్రియను పారదర్శకంగా, ఖచ్చితంగా పూర్తిచేయడానికి రాజకీయ పార్టీల ప్రతినిధులు బూత్ లెవెల్ ఏజెంట్ల జాబితాలను వెంటనే సమర్పించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో బూత్ లెవెల్ అధికారులు మ్యాపింగ్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు, రాజకీయ పార్టీల సహకారం ఎంతో అవసరమని అన్నారు.త్వరలో నిర్వహించబోవు (ఎస్.ఐ.ఆర్) స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ గూర్చి కలెక్టర్ రాజకీయ పార్టీ ప్రతినిధులకు వివరించారు. ఇందులో భాగంగా బూత్ లెవెల్ ఆఫీసర్లు, జిల్లాలోని వారి పరిధిలో గల బూత్ లలో ప్రతి ఇంటింటికి వస్తారని వారితో ఒక జత ఎన్యూమరేటర్ ఫారం ని తీసుకువచ్చి ప్రతి ఓటరు వివరాలు అడిగి తెలుసుకుని వాటిని తగు సమాచారంతో నింపి, ఒక ప్రతిని వారి వెంట తీసుకొని మరొక ప్రతిని ఓటరుకు అందజేస్తారని అన్నారు. ఈ సమావేశంలోఎన్నికల విభాగం సూపరింటెండెట్ , వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# డ్రగ్స్- మత్తు పదార్థాలపై పాలిటెక్నిక్ కాలేజీ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం...

ఎరైవ్ అండ్ ఎలైవ్ ప్రోగ్రాం నిర్వహించిన ఎస్సై ముత్తయ్య..



అక్షర కలం నాగార్జునసాగర్ / నందికొండ

నాగార్జునసాగర్ పైలాన్ కాలనీలోని పాలిటెక్నిక్ కాలేజీ విద్యార్థులకు విజయపురి టౌన్ పోలీస్ వారి ఆధ్వర్యంలో మత్తు పదార్థాల వినియోగం మరియు రోడ్డు భద్రత తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నాగార్జునసాగర్ టౌన్ ఎస్ఐ ముత్తయ్య మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం అనేది ఒక విషయం వలయం అని సరదాగా మొదలయ్యే ఈ అలవాటు మెదడుపై తీవ్ర ప్రభావం చూపి ఆలోచన శక్తిని హరిస్తుందని అన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ చదువు క్రీడల పై తమ దృష్టి ఉంచాలని, రోడ్డు భద్రత మరియు బాధ్యతయుతమైన డ్రైవింగ్ పై విద్యార్థులు దృష్టి పెట్టాలని అన్నారు. సురక్షితంగా గమ్యాన్ని చేరుకోవడం(ఎరైవ్ ) కాకుండా ప్రాణాలతో ఇంటికి రావడం(ఎలైవ్) కూడా ఎంతో ముఖ్యమని అన్నారు. డ్రైవింగ్ చేసేటప్పుడు సెల్ ఫోన్ వాడవద్దని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలని, మైనర్లకు వాహనాలు అందిస్తే కఠిన చర్యలు తప్పవని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఐలయ్య , హెడ్ కానిస్టేబుల్ శంకర్ బాబు సతీష్ రెడ్డి జావేద్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ పి ఎఫ్ ఆధ్వర్యంలో స్వచ్ భారత్...





అక్షర కలం నాగార్జునసాగర్ / నందికొండ..

నాగార్జునసాగర్ మార్చి,31: ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక యాక్షన్ 99 కార్యక్రమంలో భాగంగా మంగళవారం నాగార్జునసాగర్ లో స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ ఆధ్వర్యంలో స్వచ్ భారత్ నిర్వహించారు. నందికొండ మున్సిపాలిటీ చైర్ పర్సన్ స్వర్ణ మానస సుమన్, అసిస్టెంట్ కమాండెంట్ విజయభాస్కరరావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాసరావు, ప్రతాప్ నాయుడు ఆధ్వర్యంలో ఎస్ పి ఎఫ్ డైరెక్టర్ జనరల్ స్వాతి లక్రా, జోన్ డిఐజి మాధవరావుల ఆదేశాల మేరకు నిర్వహించిన కార్యక్రమాన్ని పైలాన్ పిల్లర్ నుంచి లెఫ్ట్ ఎర్త్ డ్యాం చివరి వరకు ఇరుపక్కల స్వచ్ఛత భారత్ కార్యక్రమంలో భాగంగా శుభ్రం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 99 యాక్షన్ ప్లాన్ లో భాగంగా ప్రతి మంగళ వారం ఏదో ఒక కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లుగా తెలిపారు. దీనిలో భాగంగానే అనేకసార్లు స్వచ్ భారత్, రక్త దాన శిబిరం, అనాథ పిల్లలకు, పేదవారికి దుస్తులు, ఆహార పదార్థాల అందజేత లాంటి కార్యక్రమాలు నిర్వహించి ఎస్ పి ఎఫ్ విభాగాన్ని ఉన్నత స్థాయిలో నిలిచే విధంగా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా నందికొండ మున్సిపాలిటీకి చెందిన మహారాజుల సేవా సంఘం మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సాగర్ డ్యాం ఏ.ఈ.నరసింహమూర్తి, నాగార్జునసాగర్ లోని జెన్కో ఎస్ పి ఎఫ్ విభాగం, సాగర్ ప్రాజెక్ట్ భద్రత విభాగం, మిర్యాలగూడకు చెందిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కరెన్సీ చెస్ట్ విభాగం, సాగర్ డ్యామ్ సిబ్బంది,నందికొండ మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# నానో విప్లవంతో రైతుకు మేలు

## కలెక్టర్ చంద్రశేఖర్ పిలుపు

## వానాకాలం సాగుపై

## కలెక్టర్ సమీక్ష

## అధిక ఆదాయం ఇచ్చే ఉద్యాన పంటల వైపు రైతులను మళ్లించాలి

## 10 వేల సాయిల్ హెల్త్ కార్డుల పంపిణీని వేగవంతం చేయలని ఆదేశం







ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం

నానో ఎరువుల ద్వారా సుస్థిర వ్యవసాయం వైపు రైతులను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ వ్యవసాయ అధికారులకు సూచించారు. మంగళవారం ఆయన తిప్పర్తి మండలం, దుప్పలపల్లి రైతు వేదికలో వ్యవసాయ అధికారులకుద్దేశించి నానో ఎరువుల వినియోగం ద్వారా సుస్థిర వ్యయవసాయాన్ని ప్రోత్సహించడంపై నిర్వహించిన సాంకేతిక ప్రదర్శన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నానో యూరియా వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలని, డ్రోన్ సాంకేతికత ద్వారా నానో యూరియాను సమర్థవంతంగా ఉపయోగించి పంట దిగుబడులను పెంచే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. 2026 వానాకాలం సాగుకు రైతులను ముందునుండే సన్నద్ధం చేయాలన్నారు.రైతులు సన్న రకం వరి పండించేలా రైతులను ప్రోత్సహించాలన్నారు. వానకాలం సీజన్లో వ్యవసాయ యంత్రాల వినియోగాన్ని పెంచేందుకు ముందుగానే ప్రణాళిక రూపొందించాలని సూచించారు. పంట మార్పిడి పద్ధతులను రైతులకు వివరించి వేరుశనగ, పెసలు మినుములు వంటి పంటలను ప్రోత్సహించాలని చెప్పారు.అదేవిధంగా రైతులను ఉద్యాన పంటల వైపు మళ్లించి స్వీట్ ఆరెంజ్, మలబార్ వంటి అధిక ఆదాయం ఇచ్చే పంటలను సాగు చేయించాలన్నారు . రైతులు పత్తి సాగుపై దృష్టి పెట్టేలా చూడాలని, నకిలీ పత్తి విత్తనాలు కొని మోసపోకుండా ఒరిజినల్ విత్తనాలు మాత్రమే రైతులకు అందేలా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.నకిలీ విత్తనాలు అమ్మే వారిపై కేసులు నమోదు చేసి రైతులకు ఇబ్బందికలగకుండా చూడాలన్నారు. అలాగే జిల్లాకు కేటాయించిన సుమారు 10 వేల సాయిల్ హెల్త్ కార్డులు త్వరితగతిన రైతులకు అందజేయాలని, భూమి ఆరోగ్యాన్ని మెరుగుపరచే చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులు సాంప్రదాయ పద్ధతులతో పాటు, ఆర్గానిక్ సాగు వైపు మళ్లి అధిక ఆదాయం పొందేలా వ్యవసాయ శాఖ అధికారులు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, జిల్లా ఉద్యాన శాఖ డిడి సుభాషిణి, తిప్పర్తి మండల ఏఈఓ సన్నీ రాజ్, వ్యవసాయ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అతివల ఉచిత బస్ ప్రయాణంతో అభివృద్ధి దిశగా ఆర్టీసీ

## మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి.

## 290 కోట్లు దాటిన మహిళల ఉచిత బస్సు ప్రయాణాలు.

## 10 వేల కోట్లు మహిళలకు అదా...





(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, మార్చ్,31)

రాష్ట్రంలో ప్రజలు ఎన్నుకున్న ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రారంభించిన తొలి పథకం మహాలక్ష్మి పథకమే అని, ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణం చేసిన వెంటనే మహిళలకు ఉచిత ప్రయాణ బస్ ను సీఎం ప్రారంభించారని, 2023 డిసెంబర్ 3 న రాష్ట్రవ్యాప్తంగా అమలు చేసిన ఈ పథకం ద్వారా ఇప్పటి వరకు 290 కోట్లకు పైగా మహిళలు బస్సుల్లో ఉచిత ప్రయాణాలు చేయడంతో రూ. 10 వేల కోట్లకు పైగా అదా అయిందని రాష్ట్ర పశు సంవర్ధక, పాడి పరిశ్రమ అభివృద్ధి, మత్స్య, క్రీడలు యువజన సర్వీసుల శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి తెలిపారు. మహాలక్ష్మి పథకం ప్రారంభమైన నాటి నుంచి ఇప్పటి వరకు 290 కోట్ల మహిళలు ఉచితంగా బస్సుల్లో ప్రయాణించిన సందర్భంగా ఆర్టీసీ ఆధ్వర్యంలో మక్తల్ బస్టాండ్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా మంత్రికి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్లు ఫణీంద్ర రెడ్డి, శ్రీను, ఆర్టీసీ డిపో మేనేజర్ లావణ్య పూల మొక్కలు ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం బస్టాండ్ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడారు. మహిళల గౌరవాన్ని, ఆత్మాభిమానాన్ని కాపాడేందుకు సీఎం రేవంత్ రెడ్డి ఉచిత బస్ పథకాన్ని ప్రవేశ పెట్టారన్నారు. పుట్టింటికి వెళ్ళాలంటే భర్త, కొడుకు తో మహిళలు డబ్బు అడిగే పరిస్థితి ఉండేదని, ఇప్పుడు మహిళలు నయా పైసా ఖర్చు పెట్టకుండా రాష్ట్రంలో ఏ పుణ్యక్షేత్రానికైనా వెళ్లి రావచ్చని, విద్యార్థినిలు, యువతులు పాఠశాలల,కళాశాలకు వెళ్లవచ్చనీ ఆయన స్పష్టం చేశారు. గతంలో ఆర్టీసీ కార్మికులు 56 రోజుల పాటు నిరసన చేసినా, 50 మంది కార్మికులు చనిపోయినా పట్టించుకోలేదని మంత్రి ఎద్దేవా చేశారు. కానీ తమ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆర్టీసీ నీ ఆదుకోవాలని, బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించాలని సీఎం సంకల్పిశీచి మహాలక్ష్మి పథకం అమలు చేయడంతో నాడు నష్టాల్లో ఉన్న ఆర్టీసీ నేడు ఆదాయం దిశగా దూసుకెళ్తోందని పేర్కొన్నారు. ఉచిత ప్రయాణం చేసిన మహిళల డబ్బు ప్రభుత్వమే చెల్లించి ఆర్టీసీ కి జీవం పోసిందని స్పష్టం చేశారు. నారాయణపేట లో ఇప్పటివరకు 123 కోట్లు ప్రభుత్వం ఆర్టీసీ కి చెల్లించిందని వెల్లడించారు. దీంతో నారాయణ పేట జిల్లా మహిళలు రోజుకు 12 లక్షలు ఆదా చేసుకున్నట్లు మంత్రి తెలిపారు. ప్రభుత్వం డబ్బు చెల్లించడం ద్వారా ఆర్టీసీ ని బతికించుకోగలిగామన్నారు. ప్రతిపక్షాలు ఉచిత బస్సు పై అవహేళన గా మాట్లాడుతున్నాయని ఇది సరైన పద్ధతి కాదన్నారు. ఉచిత బస్సు ప్రయాణం వల్ల మహిళలు చాలా డబ్బు ఆదా చేసుకున్నారని మంత్రి తెలియజేశారు. నిజం గడప దాటక ముందే అబద్దం ఊరు తిరిగి వస్తుందని ప్రతిపక్షాలనుద్యేశించి ఎద్దేవా చేశారు. ఇంటిని నడిపే శక్తి ఉన్న మహిళలు దేనినైనా సాధించగలరని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో మహిళా సంఘాలకు ఆర్టీసీ అద్దె బస్సులు,పెట్రోల్ బంక్ ల నిర్వహణ, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలను ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. ఆర్టీసీ బస్సులను కొనుగోలుకు జిల్లాలోని 11 మండలాల మహిళా సమాఖ్యలకు ప్రభుత్వం 30 లక్షల చొప్పున రుణాలు ఇచ్చిందన్నారు. మహిళల కోసం ప్రభుత్వం ఏమైనా చేయడానికి సిద్ధంగా ఉందని, జిల్లాలో మహిళల భద్రత, గౌరవాన్ని కాపాడే బాధ్యత జిల్లా అధికారులపై ఉందని తెలిపారు. మహిళలను గౌరవిస్తేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందన్నారు. గత ప్రభుత్వం వరి వేస్తే ఉరి అన్నారని, ఇప్పుడు ప్రజా ప్రభుత్వం వచ్చాక వరి ని సిరి చేశామన్నారు. సన్న బియ్యం పండించిన రైతులకు మద్దతు ధర ఇవ్వడం తో పాటు బోనస్ ఇచ్చి ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని తెలిపారు. వాటిని సన్న బియ్యం గా మార్చి రేషన్ షాపుల ద్వారా ప్రతీ పేద వాడికి ఆరు కిలోల చొప్పున ఇస్తున్నామని గుర్తు చేశారు. చివరగా మక్తల్ నియోజకవర్గంలో తారు రోడ్డు లేని ఊరు అంటూ ఉండదని, అలాగే రోడ్డు ఉన్న ప్రతీ ఊరికి ఆర్టీసీ బస్సును నడిపించాలని, ముఖ్యంగా పాఠశాలల సమయానికి ఆయా గ్రామాలకు బస్సులు అందుబాటులో ఉండేలా చూడాలని ఆర్టీసీ డిపో మేనేజర్ లావణ్య కు మంత్రి సూచించారు. మక్తల్ నియోజక వర్గ కేంద్రంలో రూ.5 కోట్లతో నూతనంగా ఆర్టీసీ బస్ స్టాండ్ ను ఏర్పాటు చేసుకుందాం అన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ.. ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి గొప్ప పథకం అన్నారు. మహిళల చేతుల్లోనే డబ్బు ఆదా అవుతుందన్నారు. ఈ పథకంతో మహిళలకు రాష్ట్ర వ్యాప్తంగా 10 వేల కోట్లు ఆదా అయిందన్నారు. మహిళల ఉచిత బస్ ప్రయాణ ఖర్చులను ప్రభుత్వమే ఆర్టీసీకి చెల్లిస్తోందన్నారు. ప్రభుత్వం మహిళల సంక్షేమానికి కొత్త కొత్త పథకాలు తీసుకువచ్చే అవకాశం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఏ మొగులప్ప, మక్తల్ మున్సిపల్ చైర్ పర్సన్ మానస హన్మంతు, మార్కెట్ కమిటీ చైర్మన్ రాధా లక్ష్మా రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు అరుంధతి, తదితరులు పాల్గొన్నారు.

# భూ శంకరయ్య సేవలు మరువలేనివి

మందమర్రి, మార్చి 31 అక్షర కలం ప్రతినిధి:

సుదీర్ఘకాలం సింగరేణి సంస్థకు సేవలందించిన ఏరియా రక్షణ అధికారి భూ శంకరయ్య సేవలు మరవలేనివని ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ తెలిపారు. ఏరియా జిఎం కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన భూశంకరయ్య వీడ్కోలు కార్యక్రమానికి ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ ముఖ్యఅతిథిగా హాజరై, భూ శంకరయ్య దంపతులను ఘనంగా సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా జిఎం రాధాకృష్ణ మాట్లాడుతూ, భూశంకరయ్య తన సుదీర్ఘ సర్వీసులో సింగరేణి అభివృద్ధికి ముఖ్యంగా గనుల్లో భద్రత ప్రమాణాల పెంపునకు కృషి చేశారని కొనియాడారు. నిబద్ధతతో పనిచేసే అధికారుల వల్ల సింగరేణి సంస్థ విజయవంతంగా నడుస్తుందని తెలిపారు. ఆయన శేష జీవితం ఆయురారోగ్యాలతో గడపాలని ఆకాంక్షించారు. అనంతరం బెల్లంపల్లి రీజియన్ సేఫ్టీ జిఎం రఘు కుమార్, ఏరియా ఎస్ఓటు జిఎం జివిల్ ప్రసాద్, డీజిఎం పర్సనల్ అశోక్ లు మాట్లాడుతూ, భూ శంకరయ్యతో వారికున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. విధి నిర్వహణలో ఆయన కనబరిచిన చొరవ అందరికీ



ఆదర్శనీయమని తెలిపారు. అనంతరం భూ శంకరయ్య మాట్లాడుతూ, తన ఉద్యోగ ప్రస్థానంలో సహకరించిన ఉద్యోగులకు, తోటి సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా సీనియర్ పర్సనల్ అధికారి సత్యనారాయణ, అన్ని విభాగాల హెచ్వోడీలు, జిఎం కార్యాలయ సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఏరియా లక్ష్యసాధనకు సహకరించండి

మందమర్రి, మార్చి 31 అక్షర కలం ప్రతినిధి:



సింగరేణి యాజమాన్యం ఏరియాకు నిర్దేశించిన వార్షిక లక్ష్య సాధనకు సింగరేణి గుర్తింపు కార్మిక సంఘమైన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ఇప్పటివరకు ఏ విధంగా ఉత్పత్తి లక్ష్యసాధనకు సహకరించారో, అదేవిధంగా ఇక ముందు సైతం సహకరించాలని యూనియన్ నాయకులను ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ కోరారు. ఏరియా జిఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ అధ్యక్షతన కార్మికుల పలు సమస్యలపై గుర్తింపు కార్మిక సంఘమైనా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) తో 16వ ఏరియా స్థాయి స్ట్రక్చరల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ మాట్లాడుతూ, సింగరేణి అభివృద్ధిలో, ఉత్పత్తి ఉత్పాదకతలో కార్మిక సంఘాల పాత్ర చాలా కీలకమైనదని తెలిపారు. సింగరేణి యాజమాన్యం ఉత్పత్తి, ఉత్పాదకతలోనే కాకుండా ఉద్యోగుల సంక్షేమానికి సైతం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. కార్యక్రమంలో యూనియన్ జిఎం స్థాయి స్ట్రక్చరల్ కమిటీ సభ్యులు యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్, రామకృష్ణాపూర్ బ్రాంచ్ కార్యదర్శి అక్బర్ ఆలీ, బ్రాంచ్ ఉపాధ్యక్షుడు భీమనాథుని సుదర్శన్, బ్రాంచ్ జాయింట్ కార్యదర్శి కంది శ్రీనివాస్, డిజిఎం పర్సనల్ అశోక్, కేకే గ్రూప్ ఏజెంట్ రాంబాబు, ఐఈడి ఎస్ఈ కిరణ్ కుమార్, ఏరియా స్టోర్స్ డిజిఎం ఈ అండ్ ఎం ఎం సురేష్, వర్క్ షాప్ డిజిఎం ఈ అండ్ ఎం దూప్ సింగ్, డివైపిఎం సందీప్, ఏరియా సీనియర్ సెక్యూరిటీ అధికారి రవి, సివిల్ ఈఈ రాజు, ఏరియా ఉన్నతాధికారులు,యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# గ్రామ సభలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి మండల పరిషత్ అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశం



**సంగారెడ్డి ప్రతినిధి,అక్షరకలం..**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా, వచ్చే నెల ఏప్రిల్ 2వ తేదీ నుండి జిల్లాలో నిర్వహించనున్న గ్రామసభలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మండల పరిషత్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పాండు, జెడ్పీ సీఈఓ జానకిరెడ్డి తదితరులతో కలిసి నిర్వహించిన వీడియో సమీక్ష సమావేశంలో గ్రామసభల ఏర్పాటుపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ గ్రామసభలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ప్రతి గ్రామసభ ఉదయం 10 గంటలకు ప్రారంభించాలని ఆదేశించారు . లబ్ధిదారుల ఎంపికకు సంబంధించిన వివరాలను ముందుగానే సిద్ధం చేయాలని, ప్రతి పథకం ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలని అధికారులను ఆదేశించారు. గ్రామసభలలో వ్యవసాయ శాఖకు సంబంధించిన రైతు భరోసా, రైతు బీమా, రుణమాఫీ, ధాన్యం కొనుగోలు, యాంత్రీకరణ పథకాలు, అలాగే ఆహార భద్రత కార్డులు, రేషన్ కార్డుల ద్వారా ఇంటింటికి సన్నబియ్యం పంపిణీ, చేయూత, మహాలక్ష్మి, గృహ జ్యోతి, మహిళా శక్తి, ఎస్‌హెచ్‌జీ రుణాలు, ఉపాధి హామీ పనులు తదితర ప్రభుత్వ పథకాలపై పూర్తి వివరాల సమాచారం అధికారుల వద్ద సిద్ధంగా ఉండాలని ఆదేశించారు . మహిళా రైతులకు రైతు బీమా, పింఛన్లు వంటి ఆర్థిక భరోసా కల్పిస్తున్నారని తెలిపారు. త్వరలో అమలు కానున్న ప్రభుత్వ కొత్త పథకం ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం అన్నికుటుంబాలకు వర్తిస్తుందనే విషయాన్ని తెలియజేయాలని అన్నారు . ఇంటర్మీడియట్ విద్యార్థుల మధ్యాహ్న భోజన పథకం, ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా వంటి కొత్త పథకాల వివరాలు కూడా గ్రామసభలలో వివరించాలన్నారు. యువత, స్వచ్ఛంద సంస్థలు, రైతులు, మహిళా సంఘాలు తదితరులు గ్రామసభలకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.మహిళలు, వృద్ధుల కోసం ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలని, వేసవి దృష్ట్యా తగిన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. గ్రామసభల వివరాలను నోటీస్ బోర్డులలో ప్రదర్శించడంతో పాటు దండోరా, పోస్టర్ల ద్వారా గ్రామ ప్రజలకు విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. గ్రామసభలలో లబ్ధిదారుల జాబితాలు తప్పనిసరిగా సిద్ధంగా ఉంచాలని తెలిపారు.కొత్త దరఖాస్తుల స్వీకరణ కోసం ప్రత్యేక కౌంటర్లు, ఫీడ్‌బ్యాక్ బాక్సులు ఏర్పాటు చేయాలని, గ్రామసభలలో ఎలాంటి సాంకేతిక సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. జిల్లా అధికారులు కూడా ప్రతి గ్రామపంచాయతీకి హాజరై కార్యక్రమాన్ని పర్యవేక్షించాలని ఆదేశించారు.ఈ వీడియో సమీక్ష సమావేశంలో మండల పరిషత్ అధికారులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పదవి విరమణ పొందిన ప్రాజెక్ట్ ఆఫీసర్ సతీష్...

**ఘనంగా సన్మానించిన ప్లాంట్ అధికారులు సిబ్బంది..**



**అక్షర కలం/పినపాక.**

మణుగూరు ఎస్ ఎం ఎస్ ప్లాంట్ డి వై జి ఎం ప్రాజెక్టు అధికారి బీ ఎన్ వీ సతీష్ కుమార్ ఉద్యోగ పదవీ విరమణ పొందిన సందర్భంగా మంగళవారం ప్లాంట్ అధికారులు, సిబ్బంది ఘనంగా సన్మానించి సత్కరించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మేనేజర్,ఇంచార్జ్ ప్రాజెక్ట్ అధికారి భాస్కర్ రావు మాట్లాడుతూ, ప్రభుత్వ అధికారులు కాని ఏ ఇతర ఉద్యోగులైన పదవి కాలం ముగిసిన వెంటనే పదవి విరమణ తీసుకోవడం సహజమని అన్నారు. అయితే ఎంతో కాలం నుండి ఒకే చోట ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూ తోటి ఉద్యోగస్తుల చెంతన మంచి, మానవత్వం ప్రదర్శిస్తూ ప్రతి ఒక్కరిని పలకరిస్తూ నోట్లో నాలుకల మెదిలే చురుకైన ఉద్యోగి సతీష్ కుమార్ ఈరోజు మన నుంచి వీడ్కోలు తీసుకోవడం బాధగా ఉందని అన్నారు.పదవి విరమణ అనంతరం పరిస్థితుల్లో మార్పులు వస్తాయని ఇకపై వాటిని జీవితంలో అలవాటు చేసుకోవాలన్నారు.ఈసందర్భంగా ప్రాజెక్ట్ ఆఫీసర్ సతీష్ దంపతులను ప్లాంట్ అధికారులు సిబ్బంది ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో కెమిస్ట్ సాంబశివ రాజు, ఆఫీస్ సూపరింటెండెంట్ యు నర్సింగరావు, కాంట్రాక్టర్ శ్రీనివాస రావు,సూపర్వైజర్ హరీష్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# బీజేఆర్, అంబేడ్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలి - - జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్.

**(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, మార్చ్,31)**



స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతిని, అలాగే రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలకు ఘనంగా నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సూచించారు. ఏప్రిల్ 5 న బాబు జగ్జీవన్ రామ్ జయంతి, 14 న డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మంగళవారం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో షెడ్యూలు కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. గతేడాది జయంతి వేడుకలను ఎలా నిర్వహించారో.. ఈ సారి అలాగే నిర్వహించాలని ఏర్పాట్లలో ఎక్కడా చిన్న పొరపాటు జరగకుండా చూడాలన్నారు. ప్రభుత్వ పరంగా అధికారికంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతిని ఈ నెల 5 న జిల్లా కలెక్టరేట్ లోనే నిర్వహిస్తామని, 14 న డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ జయంతిని జిల్లా కేంద్రం లోని అంబేద్కర్ చౌరస్తా లో నిర్వహించడం జరుగుతుందని ఎస్సీ కార్పొరేషన్ ఈ డీ అబ్దుల్ ఖలీల్ జిల్లా కలెక్టర్ కు తెలిపారు.

# గ్రామీణ స్థాయి నుండి మొబైల్ నెట్వర్క్ లను అభివృద్ధి చేయాలి.. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మార్చి 31:**





ప్రభుత్వ, ప్రైవేట్ మొబైల్ నెట్వర్క్ లు తమ సేవలను గ్రామీణ స్థాయి నుండి విస్తరించి ప్రజలకు మెరుగైన నెట్వర్క్ సేవలను అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో ఏర్పాటుచేసిన జిల్లా స్థాయి టెలికం కమిటీ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు పి చంద్రయ్య, శ్రీనివాస్ రావు లతో కలిసి ప్రైవేట్ నెట్ వర్క్, టి - ఫైబర్ నెట్ వర్క్ ల ప్రతినిధులు, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అన్వేష్, సంబంధిత శాఖల జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, నెట్వర్క్ సేవలను గ్రామీణ స్థాయిలో మరింత అభివృద్ధి చేసి నాణ్యమైన సిగ్నల్స్ అందించే దిశగా కృషి చేయాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా బ్రాడ్ బ్యాండ్ సేవలను విస్తరించాలని, మొబైల్ టవర్లు ఏర్పాటు చేసి నిబంధనల ప్రకారం నాణ్యమైన సిగ్నల్స్ అందించాలని తెలిపారు. సమృద్ధి గ్రామపంచాయతీ, డిజిటల్ భారత్ నిధి పథకాల ఏర్పాటు కొరకు భూసేకరణ, టెలికాం మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. టెలికాం టవర్ సైట్ లకు విద్యుత్ సరఫరా విస్తరణ, ప్రభుత్వ సంస్థలకు బ్రాడ్ బ్యాండ్ కనెక్టివిటీ, భారత్ నెట్ ఇన్ఫ్రా వినియోగం అంశాలపై అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రైవేట్ నెట్వర్క్ లు టవర్ల ఏర్పాట్లు నిబంధనల ప్రకారం మార్కెట్ ధర ప్రకారం చెల్లింపులకు హామీ ఇచ్చినట్లయితే ప్రతిపాదనలను ప్రభుత్వానికి సమర్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# షెడ్యూల్డ్ కులముల నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు.. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మార్చి 31:**



జిల్లాలోని షెడ్యూల్ కులములకు చెందిన నిరుద్యోగ యువతీ యువకులకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించి ఆర్థిక పురోగతి పెంపొందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ప్రకటనలో తెలిపారు. రవాణా రంగం ఎలక్ట్రికల్ లో ఈవి 2 వీలర్ ను 90 శాతం రాయితీ, 10 శాతం బ్యాంకు రుణం కల్పించి సగటు యూనిట్ ధర 1 లక్ష రూపాయలతో 180 యూనిట్లు, ఈవి త్రిచక్ర వాహనం (సరుకు రవాణా, ప్రయాణికుల రవాణా) ను 70 శాతం రాయితీ, 30 శాతం బ్యాంకు రుణం కల్పించి సగటు యూనిట్ ధర 3 లక్షల రూపాయలతో 89 యూనిట్లు అందించడం జరుగుతుందని తెలిపారు. వ్యవసాయ పథకాలలో సోలార్ యూనివర్సల్ పంప్ కంట్రోల్, వ్యవసాయ అనుబంధ భాగం ను 100 శాతం కార్పొరేషన్ రాయితీ కల్పించి సగటు యూనిట్ ధర 3 లక్షల రూపాయల నుండి 7 లక్షల రూపాయల వరకు 19 యూనిట్లు అందించడం జరుగుతుందని తెలిపారు. పశు సంవర్ధక పథకాలలో 70 శాతం కార్పొరేషన్ రాయితీ, 30 శాతం బ్యాంకు రుణం కల్పించి సగటు యూనిట్ ధర 2 లక్షల 40 వేల రూపాయలతో 96 యూనిట్లు అందించడం జరుగుతుందని తెలిపారు. శిక్షణ కార్యక్రమాలలో భాగంగా నిరుద్యోగ యువతీ యువకులకు తెలంగాణ స్కిల్ యూనివర్సిటీ, టామ్ కామ్, ప్రధానమంత్రి అజయ్ పథకాల క్రింద జాతీయస్థాయి శిక్షణ సంస్థల ద్వారా వేతన ఉపాధి కొరకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులు తమ ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఆహార భద్రత కార్డు, కుల ధ్రువీకరణ పత్రం (తెలంగాణ ఏర్పడిన తర్వాత), ఆదాయ ధ్రువీకరణ పత్రం (మీ సేవ ద్వారా జారీ, వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల వారికి 1 లక్ష 50 వేల రూపాయలు, పట్టణ ప్రాంతాల వారికి 2 లక్షల రూపాయలకు లోబడి), వ్యవసాయేతర పథకాలకు అభ్యర్థుల వయసు 21-50 సంవత్సరాలు, వ్యవసాయ పథకాలకు 21-60 సంవత్సరాలు ఉండాలని తెలిపారు. శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్ (రవాణా రంగ పథకాలకు), షెడ్యూల్డ్ కులాల పారిశ్రామికవేత్తలు, గిగ్ వర్కర్లకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని, పట్టాదారు పాసు పుస్తకం (సోలార్ పంపు సెట్ కోసం కనీసం 2 ఎకరాల భూమి అవసరం), బోరు బావి, నీటి లభ్యతను నిర్ధారిస్తూ గ్రామ కార్యదర్శి నుండి ధ్రువీకరణ పత్రం సమర్పించాలని, సదరం సర్టిఫికెట్ (దివ్యాంగుల కొరకు), పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు ఉండాలని తెలిపారు. పాడి పశువుల పథకం కొరకు పశుగ్రాసం పెంచడానికి కనీసం 10 గుంటల సాగునీటి సౌకర్యం ఉన్న సొంత, కౌలు భూమి కలిగిన షెడ్యూల్డ్ కులముల లబ్ధిదారులకు అందించడం జరుగుతుందని తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు ఏప్రిల్ 8వ తేదీ లోగా ఓబిఎంఎంఎస్ పోర్టల్ లో తమ వివరాలు నమోదు చేసుకోవాలని తెలిపారు. ఆన్ లైన్ లో అప్ లోడ్ చేసిన దరఖాస్తులను డౌన్ లోడ్ చేసుకొని సరైన ధ్రువపత్రాలు జత చేసి సంబంధిత మండలం, మున్సిపాలిటీ కార్యాలయాలలో సమర్పించాలని, ఆసక్తి అర్హత గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# యాసంగి ధాన్యం ప్రతి గింజ కొనుగోలు చేయాలి: జిల్లా కలెక్టర్ అంకిత్

**అక్షర కలం/ భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి:**





యాసంగి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహిస్తూ రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడిఓసి సమావేశ మందిరంలో జిల్లా పౌర సరఫరాల సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ తో కలసి కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జులు, వ్యవసాయ, సహకార, డీఆర్‌డీఏ, తూనికలు-కొలతలు, రవాణా, మార్కెటింగ్ శాఖ అధికారులు, సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 1,87,309 మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అంచనా ఉన్నదని, అందులో సన్న రకం 1,35,365 మెట్రిక్ టన్నులు, దొడ్డు రకం 51,944 మెట్రిక్ టన్నులు ఉన్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో 168 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని, అవసరాన్ని బట్టి అదనపు కేంద్రాలు కూడా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రభుత్వం ధాన్యాన్ని ఏ, బి గ్రేడ్‌లుగా విభజించి మద్దతు ధరలు నిర్ణయించినట్లు తెలిపారు. ఏ గ్రేడ్ ధాన్యానికి రూ. 2389, బి గ్రేడ్‌కు రూ. 2369 ధరలు నిర్ణయించగా, సన్న రకం వడ్లకు అదనంగా రూ. 500 బోనస్ ఇవ్వబడుతుందని వెల్లడించారు.ఈ సంవత్సరం ఉష్ణోగ్రతలు అధికంగా ఉండే అవకాశం ఉన్నందున కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు, హమాలీలు ఎండబారకుండా టెంట్లు, షెడ్ నెట్‌లు, చలువ పందిళ్లు ఏర్పాటు చేసి తగిన నీడ కల్పించాలని సూచించారు. తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.కొనుగోలు కేంద్రాల్లో రద్దీ నియంత్రణ కోసం క్రాప్ బుకింగ్ ఆధారంగా రైతులకు టోకెన్లు జారీ చేయాలని, అవసరమైన ఏర్పాట్లపై చెక్‌లిస్ట్ జారీ చేసి, దాని ప్రకారం చర్యలు తీసుకొని ధృవీకరణ నివేదికలు సమర్పించాలని సూచించారు.సరిహద్దు రాష్ట్రాల నుండి అక్రమంగా ధాన్యం రాకుండా జిల్లాలో చెక్‌పోస్టుల ద్వారా పటిష్ట నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని అదే రోజు ఆన్‌లైన్ నమోదు చేసి రైస్ మిల్లులకు తరలించాలని, రవాణాలో జాప్యం జరగకుండా మిల్లర్లు చర్యలు తీసుకోవాలని చెప్పారు.ధాన్యం విక్రయాలపై రైతులకు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తే రైతులకు మెరుగైన ధర లభిస్తుందని, రైతులను సన్నద్ధం చేయాలని సూచించారు. తరుగు పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేస్తే సంబంధిత సెంటర్ ఇన్‌చార్జులు, మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.రైతులు ధాన్యం విక్రయానికి వచ్చినప్పుడు ఆధార్ కార్డు, బ్యాంక్ వివరాలు, పట్టాదారు పాస్‌బుక్ జిరాక్స్ వెంట తీసుకురావాలని సూచించారు. ఆధార్‌కు లింక్ అయిన మొబైల్ నెంబర్‌కు వచ్చే ఓటీపీ ద్వారా రిజిస్ట్రేషన్ జరుగుతుందని తెలిపారు. గన్నీ సంచులు సరిపడా నిల్వలో ఉంచి, ఆన్‌లైన్ నమోదు చేసిన రైతులకు మాత్రమే ఇవ్వాలని, వాటి వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేయాలని సూచించారు.కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్లు, మాయిశ్చర్ మీటర్లు సిద్ధంగా ఉంచాలని, బ్యానర్ల ద్వారా మద్దతు ధరలు, నాణ్యతా ప్రమాణాలు, అధికారుల సంప్రదింపు వివరాలు స్పష్టంగా ప్రదర్శించాలని ఆదేశించారు. సన్న వడ్లు, దొడ్డు వడ్లకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయాలని సూచించారు.

# అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలి

**జిల్లా అదనపు కలెక్టర్**

**(స్థానిక సంస్థలు) పి చంద్రయ్య**

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మార్చి 31:

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య తెలిపారు. మంగళవారం జిల్లాలోని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ 24వ డివిజన్ నస్పూర్ పరిధిలోని తాళ్లపల్లి, సింగాపూర్, గుత్తేదారుపల్లి ప్రాంతాలలో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అన్వేష్ తో కలిసి పర్యటించి పారిశుద్ధ్య నిర్వహణ, అభివృద్ధి పనుల అమలు తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య మాట్లాడుతూ, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న బయో మైనింగ్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని, ఆండాళమ్మ కాలనీ డంపింగ్ యార్డులో బయో మైనింగ్ పనులు పూర్తి అయ్యాయని, ఈ ప్రాంతంలో త్వరగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. తాళ్లపల్లి, సింగాపూర్ రిహాబిలిటేషన్, రీసెటిల్మెంట్ కాలనీలో సందర్శించి పారిశుద్ధ్య పరిస్థితులు, మురుగు కాలువ వ్యవస్థ నిర్వహణను పరిశీలించి క్రమం తప్పకుండా శుభ్రత చర్యలు చేపట్టాలని, డివిజన్ పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలపై స్థానిక ప్రజలతో మాట్లాడి సంక్షేమ పథకాల అమలు వివరాలను తెలుసుకున్నారు. రుణాల మంజూరు విషయంలో తలెత్తిన ఇబ్బందులు, పారిశుద్ధ్య సమస్యలను జిల్లా అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు క్షేత్రస్థాయిలో పని చేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అందేలా పర్యవేక్షించాలని తెలిపారు. అనంతరం నెన్నెల మండలంలోని గ్రామపంచాయతీలలో పర్యటించి ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమం అమలుతీరును పరిశీలించారు. చెత్త సేకరణ, అంతర్గత రహదారుల శుభ్రత, మురుగు కాలువల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, గ్రామ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా క్రమం తప్పకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించి లబ్ధిదారులు నిబంధనల ప్రకారం నిర్ణీత విస్తీర్ణంలో ఇండ్లు నిర్మించుకునేలా అధికారులు అవగాహన కల్పించాలని తెలిపారు. లబ్ధిదారులతో మాట్లాడగా బిల్లుల మంజూరులో ఆలస్యం జరుగుతుందని అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న రేషన్ కార్డులు, గృహ జ్యోతి ఇతర సంక్షేమ పథకాల అమలు వివరాలను తెలుసుకొని పథకాల నిర్వహణలో తలెత్తిన సమస్యల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ 24వ డివిజన్ కార్పొరేటర్, నెన్నెల మండల పరిషత్ అభివృద్ధి అధికారి హై, మండల పంచాయతీ అధికారి శ్రీనివాస్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



# తీలేరు గ్రామంలో సిసి రోడ్డు పనులు ప్రారంభం ; - గ్రామ సర్పంచ్ మురళి....



(అక్షర కలం,నారాయణపేట జిల్లా రిపోర్టర్ మార్చ్ 31),

నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల పరిధిలోని తీలేరు గ్రామంలో మంగళవారం నాడు సిసి రోడ్డు పనులను గ్రామ సర్పంచ్ మురలి ఆధ్వర్యం లో ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరుల సమావేశంలో గ్రామ సర్పంచి మురారి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన కోరారు.గ్రామ సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ అశోక్ కుమార్, గ్రామ వార్డు సభ్యులు, నాయకులు, యువకులు , పెద్దలు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వానికి మారుపేరు యలమందల జగదీష్

**ఇద్దరు పేద కుటుంబాలకు నెలకు సరిపడ నిత్యవసర సరుకులు పంపిణీ**





అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

ఖమ్మం: ఇద్దరు పేద కుటుంబాలకు నెలకు సరిపడ నిత్యవసర సరుకులు పంపిణీ చేసి మానవత్వానికి మారుపేరుగా నాయి బ్రాహ్మణ సేవా సంఘం నగర అధ్యక్షులు అండ్ ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు యలమందల జగదీష్ నిలిచారు. ఖమ్మం అర్బన్ మండలం కైకొండాయిగూడెం, 1వ డివిజన్ లో మంగళవారం బోద నాగేశ్వరరావు (చిన్న), బోద ఉమ అనారోగ్యంతో మరణించి అనాదలుగా మిగిలిన ముగ్గురు పిల్లలు ఉన్న కుటుంబానికి, అదేవిధంగా కొడుకు చనిపోయి అనారోగ్యంతో ఒంటరి జీవితం గడుపుతున్న బొమ్మకంటి బూబమ్మ కుంటుంబానికి, ఇరువురి కుటుంబాలకు నెలకు సరిపడ నిత్యవసర సరుకులు, 25కేజీల బియ్యం, కొంత ధన రూపంలో ఆర్థికసాయం అందించి జగదీష్ మానవత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా యలమందల జగదీష్ మాట్లాడుతూ.. పేదవారికి, ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం మానవ ధర్మం అన్నారు. మానవసేవయే మాధవసేవ అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గుర్రం వెంకట్రామయ్య, తుళ్లూరు ప్రసాద్, గుర్రం కృష్ణయ్య, తేజావత్ వీరన్న, గద్దల నాగేశ్వరరావు, తేజావత్ సంఘం, జక్కంపూడి సతీష్, తుళ్లూరు మధు, జగదీష్ యువసైన్యం మంచాల నాగ, తోట సతీష్, ఆంగోతు కిషోర్, కంచర్ల శేఖర్, పందుల కార్తిక్, ఉప్పెర్ల ఉదయ్, కొండా రాకేష్, బొమ్మకంటి జగదీష్, లింగనబోయిన నవదీప్, మంచాల రాజు, లింగనబోయిన హేమంత్, మల్లు భరత్, రాగం పండు, వనపర్తి ఉదయ్, తేజావత్ బాలకృష్ణ, కుమ్మరకుంట్ల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 1 బ్లాక్ డేను జయప్రదం చేయండి.

## సంయుక్త కార్మిక సంఘాల పిలుపు.

అక్షర కలం / ఇల్లందు.

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఏప్రిల 1న కార్మిక సంఘాలు తలపెట్టిన బ్లాక్ డే కార్యక్రమంలో కార్మికులు సంపూర్ణంగా పాల్గొని జయప్రదం చేయాలని ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు కొక్కు సారంగపాణి, సిఐటియు జిల్లా సహాయకార్యదర్శి ఎస్.ఏ.నబి, టియుసిఐ ఇల్లందు ఏరియా కార్యదర్శి మల్లెల వెంకటేశ్వర్లు,



ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షులు బానోత్ రాంసింగ్ పిలుపునిచ్చారు. మంగళవారం ఇల్లెందు ఐఎఫ్టియు కార్యాలయంలో ఐఎఫ్టియు జిల్లా సహాయకార్యదర్శి ఎం.డి.రాసుద్దీన్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన కార్మిక సంఘాల సంయుక్త సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం 29కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లను తీసుకొచ్చి కార్మికుల మెడకు ఉరితాళ్ళు బిగిస్తుందని విమర్శించారు.లేబర్ కోడ్స్ రద్దు చేసే వరకు కార్మిక వర్గం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కొప్పుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# హాట్‌స్పాట్లను సందర్శించిన కల్లూరు ఏసిపి వసుంధర యాదవ్

అక్షర కలం/ కల్లూరు:

రోడ్డు ప్రమాదాల నియంత్రణలో భాగంగా వి.ఎం.బంజర్ పోలీస్ స్టేషన్ పరిధిలో తరచు జరిగే రోడ్డు ప్రమాద హాట్‌స్పాట్లను ఎన్‌హెచ్‌ఏఐ అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్, సైట్ ఇంజనీర్లు,మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్,మున్సిపల్, విద్యుత్ శాఖ అధికారులు సిఐ తో కలసి కల్లూరు ఏసీపీ వసుంధర



యాదవ్ సందర్శించారు. రింగ్ సెంటర్‌లో వేసిన రంబుల్ స్ట్రిప్స్‌ను పరిశీలించారు. గ్రీన్ ఫీల్డ్ హైవే వైపు వెళ్లే





వాహనాల వేగాన్ని నియత్రించడానికి సర్వీస్ రోడ్లపై స్పీడ్ బ్రేకర్లు వేయాలని సూచించారు. రోడ్లు స్పష్టంగా కనిపించే విధంగా రోడ్డు ఇరువైపులా ఉన్న చెట్ల పొదలను తొలగించారు. అనంతరం "అరైవ్ అలైవ్ క్యాంపెయిన్" 3వ దశలో భాగంగా హెల్మెట్ వాడకం, రహదారి భద్రతా నిబంధనలను పాటించడంపై వి.ఎం.బంజర్ రింగ్ సెంటర్‌లో సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, ఆటో యూనియన్ సభ్యులు, దుకాణదారులు, ఇతర భాగస్వాములతో సమావేశం నిర్వహించి మాట్లాడారు.ప్రతి వ్యక్తి సురక్షితంగా ఇంటికి చేరుకోవడానికి సురక్షితమైన వాహనం నడపడం చాలా ముఖ్యమని అన్నారు. కుటుంబాలు క్షేమంగా ఉండాలని లక్ష్యంతో చేపట్టిన'అరైవ్ అలైవ్' భావనపై దృష్టి పెట్టి ముఖ్యంగా బయటకు వెళ్తున్న తమ భర్తలను, కుమారులను సురక్షితంగా వాహనం నడిపి క్షేమంగా ఇంటికి తిరిగి రావాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని చెప్పాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా కల్లూరు డివిజన్ లో వివిధ పోలీస్ స్టేషన్ల ఇతర శాఖలతో కలిసి 'అరైవ్ అలైవ్' అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తూ, సూచిక బోర్డులను ఏర్పాటు చేయడం, గుంతలను పూడ్చుడం, చెత్తాచెదారాన్ని తొలగించడం వంటి దిద్దుబాటు చర్యలు తీసుకుంటున్నాయని పేర్కొన్నారు.

# ఎమ్మెల్యే కోరం కనకయ్యకు వినతి పత్రం అందజేసిన యాకూబ్ షావలి.



అక్షర కలం / ఇల్లెందు.

చనిపోయిన మున్సిపల్ కార్మికుల కుటుంబాల నుండి, ఒకరికి ఉద్యోగం కల్పించాలని ఇల్లందు తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం ఇల్లందు మున్సిపల్ బడ్జెట్ సమావేశానికి, హాజరైన కోరం కనకయ్య ను జిల్లా కార్యదర్శి షేక్ యాకూబ్ షావలి కోరారు. అనంతరం ఎమ్మెల్యే కోరం కనకయ్యకు ఇచ్చిన వినతిపత్రంలో పేర్కొన్న అంశాలను వారు వివరించారు. గత ఐదు పాలకవర్గాల చైర్మన్లు చనిపోయిన కుటుంబాల నుండి ఒకరికి ఉద్యోగం కల్పించారని, ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈ కార్మికులకు ప్రభుత్వం ద్వారా జీతాలు రావని ఇల్లెందు పట్టణంలోని వ్యాపారస్తులు గృహ యజమానులు కట్టే ఇంటి పన్ను నీటి పన్నుల ద్వారానే ఈ కార్మికులకు జీతాలు చెల్లిస్తారని తెలిపారు. చనిపోయిన మున్సిపల్ కార్మికుల కుటుంబాల నుండి ఒకరిని ఇల్లందు మున్సిపల్ పాలకవర్గం తీసుకోవాలని కమిషనర్ను కోరడం తో స్పందించిన కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా నాకు అనుమతి కావాలని అన్నారని యాకూబ్ షావలి తెలిపారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ హైదరాబాద్ డిఎంఏ ఆఫీసుకు వెళ్లిన కూడ అక్కడ ఎవరు రెస్పాండ్ అవుతలేరని తెలియజేశారు. ఎమ్మెల్యే జోక్యం చేసుకొని పాలకవర్గం ద్వారా ఈ కార్మికులను తీసుకునే విధంగా చూడాలని చనిపోయిన కుటుంబాలకు న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన ఎమ్మెల్యే ను కోరారు. కోరారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మున్సిపల్ వైస్ చైర్మన్ పెండేల రాజు,తోటి కౌన్సిలర్లు పాల్గొనగా మృతులు దేవుళ్ళపల్లి మోహన్ రావు, ఆక్కపాక శ్రీధర్, చొప్పరి సంపత్, మాతంగి కొమరయ్య, జాడి శివకుమారి, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మహిళల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మార్చి 31:

రాష్ట్రంలోని మహిళల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్లా రమ్య, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి, ఆర్టిసి మంచిర్యాల డిపో మేనేజర్, జిల్లా మహిళా సమాఖ్య ప్రతినిధి అనితలతో కలిసి ఎపిఎంలు, డిపిఎంలు, స్వయం సహాయక సంఘాల మహిళలతో మహాలక్ష్మి పథకం అమలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, మహిళల సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకంలో ఉచిత బస్సు ద్వారా రాష్ట్రంలోని మహిళలకు దాదాపు 10 వేల కోట్ల రూపాయల లబ్ధి చేకూరిందని తెలిపారు. రాష్ట్రంలోని ఏ ప్రాంతం నుండి ఏ ప్రాంతానికైనా ఉచిత బస్సు ప్రయాణం ద్వారా మహిళలకు నగదు పొదుపు జరుగుతుంని, తద్వారా ఆ నగదును కుటుంబ పోషణ నిమిత్తం వినియోగించవచ్చని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు పథకంలో మహిళలకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ మహిళల పేరిట పథకం అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించడం జరుగుతుందని, 500 రూపాయలకే రాయితీ గ్యాస్ సిలిండర్ అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యారంగ అభివృద్ధిలో భాగంగా అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలో స్వయం సహాయక సంఘాల మహిళలను భాగస్వామ్యులను చేస్తూ అప్పగించిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించారని, తద్వారా ప్రభుత్వ పాఠశాలలలో దాదాపు 5 వేల మంది విద్యార్థుల సంఖ్య పెరిగిందని అభినందించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలలో ప్రహరీ గోడ, వంటశాల, త్రాగునీరు, అదనపు గదులు ఇతరత్రా అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని, నిష్ణాతులైన ఉపాధ్యాయులను నియమించి విద్యార్థులకు గుణాత్మక విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యా సంవత్సరం ప్రారంభం రోజున స్వయం సహాయక సంఘాల మహిళలచే తయారు చేయబడిన ఏకరూప దుస్తులను సకాలంలో విద్యార్థులకు అందించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ



పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు అవసరమైన అన్ని సదుపాయాలను కల్పించి నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. విద్య, వైద్య రంగాల అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందని తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళల ఆర్థిక అభివృద్ధి దిశగా 16 బస్సులు వస్తున్నాయని, ఆర్టిసి సంస్థకు లీజ్ కి ఇవ్వడం ద్వారా అదనపు ఆదాయం చేకూరుతుందని తెలిపారు. జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ఆదేశాల ప్రకారం చేపట్టిన ఇందిరా మహిళ శక్తి భవన్ నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయని, రాష్ట్రంలో ప్రథమంగా నిర్మాణం పూర్తి చేయబడి ప్రారంభానికి సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. ఈ భవన్ లో స్వయం సహాయక సంఘాల సభ్యులు సమావేశాలు నిర్వహించుకోవచ్చు అని, శిక్షణ తరగతులు ఏర్పాటు చేసుకోవచ్చని తెలిపారు. మహిళల సంక్షేమం దిశగా ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని అన్నారు. మహిళను కుటుంబ పెద్దగా నిర్ధారించి అన్ని ప్రభుత్వ పథకాలను అమలు చేసే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రేషన్ కార్డులను మహిళల పేరిట జారీచేసి చౌక ధరల దుకాణాల ద్వారా సన్నబియ్యం అందించడం జరుగుతుందని తెలిపారు. స్వయం సహాయక సంఘాలు అన్ని వ్యాపార రంగాలలో అభివృద్ధి చెందే దిశగా బ్యాంకు లింకేజీ ద్వారా వడ్డీ లేని రుణాలను అందించడం జరుగుతుందని, మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలిపారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ, మహాలక్ష్మి ఉచిత బస్ సౌకర్యం కల్పించిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. జన్నారం మండల కేంద్రానికి చెందిన స్వయం సహాయక సంఘం మహిళా సభ్యురాలు వరలక్ష్మి మాట్లాడుతూ, తాను గతంలో ఎక్కడికైనా వెళ్లాలి అంటే డబ్బుల గురించి ఇబ్బందులు పడాల్సి వచ్చేదని, ప్రభుత్వం మహాలక్ష్మి పథకం ద్వారా అందించిన ఉచిత బస్సు ప్రయాణంతో జిల్లా కేంద్రానికి, బంధువుల ఇండ్లకు, పనుల నిమిత్తం వెళ్లేందుకు ఆధార్ కార్డు తీసుకొని వెళ్లడంతో ప్రయాణ ఖర్చులు ఆదా అవుతున్నాయని తెలిపారు. జైపూర్ మండల కేంద్రానికి చెందిన స్వయం సహాయక సంఘం సభ్యురాలు మాట్లాడుతూ, మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం ద్వారా తనకు సంవత్సరానికి దాదాపు 40 వేల రూపాయలు మిగులుతున్నాయని, రోజువారి పనిమీద తమ గ్రామం నుండి మంచిర్యాలకు వెళ్లాలంటే 100 రూపాయలు ఖర్చు అయ్యేదని, నెలలో 20 సార్లకు పైగా ప్రయాణం చేయవలసి ఉంటుందని తెలిపారు. తద్వారా నెలకు 2 వేల రూపాయల చొప్పున ఆదా అవుతుందని, పని నిమిత్తంతో పాటు బంధువుల ఇండ్లకు, దేవాలయాలకు సంతోషంగా వెళుతున్నానని, ఉచిత బస్సు ప్రయాణం ద్వారా పొదుపు అయిన డబ్బులను కుటుంబ అవసరాలకు వినియోగించుకోవడంతో పాటు సంఘంలో పొదుపు పెంపొందించుకుంటున్నానని తెలిపారు. బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామానికి చెందిన లత ప్రభుత్వం చేపట్టిన మహాలక్ష్మి పథకం ద్వారా తాను ఇప్పటివరకు 20 వేల రూపాయల వరకు లబ్ధి పొందానని తెలిపారు. శుభకార్యాలకు, షాపింగ్ కు, దేవాలయాలకు, పిల్లల ఆసుపత్రులకు, బంధువుల కార్యక్రమాలకు వెళ్లేందుకు ఉచిత బస్సు ప్రయాణం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. మహిళ సంఘాలకు ప్రభుత్వం ఆర్థిక చేయూతతో పాటు వివిధ వ్యాపార రంగాలలో అందిస్తున్న ప్రోత్సాహంతో వ్యాపార రంగాలలో మహిళల భాగస్వామ్యం పెరుగుతుందని, తద్వారా మరింత అభివృద్ధికి సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పీస్ ఏంజిల్స్ హై స్కూల్లో స్వయం పరిపాలన దినోత్సవం ;





(అక్షర కలం నారాయణపేట, జిల్లా రిపోర్టర్, మార్చ్,31)

పీస్ ఏంజెల్స్ హై స్కూల్‌లో మంగళవారం విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు, ప్రిన్సిపాల్, డైరెక్టర్‌లుగా వ్యవహరించి బడి నిర్వహణ బాధ్యతలు చేపట్టారు. స్వయం పరిపాలన దినోత్సవం ద్వారా విద్యార్థులకు నాయకత్వం, బాధ్యత, నిర్వహణ నైపుణ్యాలు పెంపొందే అవకాశం లభిస్తుంది.మంగళ వారం స్కూల్‌లో విద్యార్థులు తరగతి నిర్వహణ, పాఠాల బోధన, అసెంబ్లీ వ్యవహారాలు వంటి కార్యకలాపాలను నిర్వహించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ కె. మల్లేష్, డైరెక్టర్ తిరుపతయ్య, ప్రిన్సిపాల్ రఘు జీవన్, ఉపాధ్యాయ బృందం ప్రధానోపాధ్యాయులుగా వ్యవహరించి విద్యార్థుల పనితీరును పర్యవేక్షించారు. ఈ విధంగా జరిగిన ఈ కార్యక్రమం విద్యార్థుల్లో స్వయంను ప్రేరేపించడమే కాకుండా, సహృదయ పరిపాలనలో పాల్గొనే మానసిక సిద్ధతను కూడా పెంపొందిస్తుంది.

## ఉద్యాన శాఖ ద్వారా ఉచిత కూరగాయ విత్తనాలు



(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, మార్చ్,31)

కూరగాయల పండించే సాగు రైతులకు ఉద్యాన శాఖ ద్వారా ఉచిత కూరగాయ విత్తనాలు ప్రతి కుటుంబంలో తమ సొంతంగా ఇంటి దగ్గర గాని టెర్రస్ పైన గాని ఇంటి ఆవరణ కాంపౌండ్ లో గానీ ప్రతి రైతు కుటుంబానికి చెందిన అర్థ ఎకరా రైతుకు పొలం ఉన్నవారికి ప్రభుత్వము తామే స్వయంగా కూరగాయలు పండించుకుని తమ కుటుంబానికి అవసరపడ్డ సేంద్రియ ఎరువుల ద్వారా కూరగాయలు సార్వమంతమైన భూములు ఉన్న ప్రతి రైతు పండించుకున్నారని ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది అందుకు ఈరోజు నారాయణపేట ఉద్యాన శాఖ కార్యాలయం నందు జిల్లా ఉద్యాన అధికారి డాక్టర్ సాయిబాబా గారి ఆధ్వర్యంలో ఉచిత విత్తనాలు పంపిణీ జరుగుతున్నది 2000 కుటుంబాలకు కూరగాయల సాగు ప్రోత్సహించడానికి మిని కిడ్స్ ఇస్తున్నారు కాబట్టి ఈరోజు సజానాపురం దామరగిద్ద మండలం గ్రామానికి చెందిన రైతులు మహిళలు కూరగాయ విత్తనాలు తీసుకపోవడం జరిగినది ప్రతిరోజు ఆహారానికి సారవంతమైన కూరగాయలు పండించి తమ కుటుంబానికి ఇతరులకు తామే ఇవ్వాలని ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నది ఇట్టి విషయాన్ని సహకార సంఘం అధ్యక్షులు లక్ష్మీకాంత్ ఆధ్వర్యంలో జనార్ధన్ సమక్షాన కాత్రే రాములు ఇతర రైతులు పాల్గొనడం జరిగింది.

## ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ను ఆహ్వానించిన ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ నాయకులు..

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి :



ఏప్రిల్ నెల 5వ తారీఖున ఆదివారం రోజు ఉదయం 10:30 కు ఖమ్మం బైపాస్ రోడ్డు రామకృష్ణఫంక్షన్ హాల్ లో ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ, గొర్రెల పెంపకం దారుల సంఘం నిర్వహిస్తున్న ఖమ్మం జిల్లా యాదవ కురుమ ప్రజాప్రతినిధుల మరియు ఎమ్మెల్యే నవీన్ యాదవ్ సన్మాన సభకు అఖిలభారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ మంగళవారం నాడు ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ను కలిసి ఆహ్వానించారు.

ఇలాంటి కార్యక్రమం చేపట్టిన అఖిల భారత యాదవ మహాసభ నాయకులను అభినందిస్తూ, యాదవ కురుమల కోసం చేసే ఎలాంటి మంచి కార్యక్రమానికైనా, ఎప్పుడు పిలిచినా వస్తానని ఎమ్మెల్యే నవీన్ యా దవ్ తెలిపినట్లుగా మేకల మల్లి బాబు యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తురక గూడెం సర్పంచ్ బుర్ర కృష్ణ, బాలిన శ్రీశైలం చిలకల వెంకటేశ్వర్లు, రాజు యాదవ్,ఊరు బెండి వెంకటేష్ యాదవ్, కన్నెబోయిన సురేష్ యాదవ్ మరియు తదితరులు పాల్గొన్నారు



# కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో జిల్లా స్థాయి క్రీడా పాఠశాల ఎంపిక పరీక్షలు నిర్వహణ

అక్షర కలం/ భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి:

కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో మంగళవారం తెలంగాణ క్రీడా పాఠశాలలో నాలుగవ తరగతి ప్రవేశాల కోసం జిల్లా స్థాయి ఎంపిక పరీక్షలను నిర్వహించారు. ఈ ఎంపిక ప్రక్రియలో భాగంగా విద్యార్థులకు పలు శారీరక దృఢత్వం మరియు నైపుణ్యాల ఆధారిత పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా అభ్యర్థులకు ఎత్తు, బరువు కొలతలతో పాటు 30 మీటర్ల ఫ్లయింగ్ స్టార్ట్, స్టాండింగ్ బ్రాడ్ జంప్, 6x10 మీటర్ల షటిల్ రన్, 800 మీటర్ల పరుగు పందెం, ఫ్లెక్సిబిలిటీ టెస్ట్ తదితర విభాగాలలో పరీక్షలు నిర్వహించారు.ఈ పరీక్షల్లో మొత్తం 80 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వీరిలో ప్రతిభ కనబరిచిన మొదటి పది స్థానాల్లో నిలిచిన విద్యార్థిని, విద్యార్థులను ఎంపిక చేసి, మొత్తం 20 మందిని వచ్చే నెల






సికింద్రాబాద్ హకీంపేటలో గల రాష్ట్ర స్థాయి క్రీడా పాఠశాలలో జరిగే తుది ఎంపికలకు పంపించనున్నట్లు జిల్లా క్రీడా శాఖ అధికారి పరందామరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.జి.ఎఫ్ నరేష్, కోచ్ మల్లికార్జున్, మంగీలాల్, స్టెల్లా, వేణుగోపాల్, యుగంధర్, సురేఖ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల భాగస్వామ్యంతో రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే తమ ప్రధాన లక్ష్యం: పోలీస్ కమిషనర్

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి :

ప్రజల భాగస్వామ్యంతో రోడ్డు ప్రమాదాలను, మరణాలను తగ్గించడమే తమ ప్రధాన లక్ష్యమని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాదాలు, ప్రాణ నష్టాలను తగ్గించాలనే సంకల్పంతో పోలీసు శాఖ ఆధ్వర్యంలో మూడోవ విడత 'అరైవ్.. అలైవ్' ప్రచార కార్యక్రమాన్ని చేపడుతోందన్నారు. అందులో భాగంగా నేలకొండపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని సర్పంచులు, ఆటో






యూనియన్, మార్కెట్ యూనియన్లు, విద్యార్థులు, స్థానిక ప్రజలతో శ్రీకర ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ..దేశ వ్యాప్తంగా రోజురోజుకి పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలు, మరణాల సంఖ్య గణనీయంగా పెరుగుతున్న నేపథ్యంలో రహదారి భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రతిష్ఠాత్మకంగా రూపొందించిన ఈ కార్యక్రమంలో రోడ్డు భద్రత ప్రాముఖ్యతను ప్రతి పౌరుడి మనసులో బలంగా నాటేందుకే అరైవ్ అలైవ్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రోడ్డుపై వెళ్లేటప్పుడు మీ కోసం ఇంట్లో ఎదురుచూసే భార్యాపిల్లలను గుర్తుకు తెచ్చుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచార కార్యక్రమం ద్వారా ప్రజలకు సురక్షిత డ్రైవింగ్ సంస్కృతిని అలవాటు చేసి, రోడ్డు భద్రతా వ్యవస్థలను పటిష్ఠం చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. విద్యార్థులు, ప్రముఖులు, మీడియా, ప్రజాప్రతినిధులు, అన్ని ప్రభుత్వ శాఖల భాగస్వామ్యంతో రోడ్డు భద్రతలో తెలంగాణను దేశానికే ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్నది తమ ధ్యేయమని పేర్కొన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకపోవడం, కార్లలో సీటు బెల్టులు పెట్టుకోకపోవడం, వాహనం నడుపుతూ సెల్‌ఫోన్ వాడడం, మద్యం సేవించి నడపడం, సిగ్నల్ జంప్, స్టాప్ లైన్ దాటడం, హైవేలపై ఆటోల ఓవర్ లోడింగ్, ఎడమవైపు నుంచి ఓవర్ టేకింగ్ వంటి ప్రమాదకర అలవాట్లపై ఈ ప్రచారంలో ప్రత్యేక దృష్టి పెట్టామని ఆయన తెలిపారు. ట్రాఫిక్ ఉల్లంఘనలపై జరిమానా విధించడం తిరిగి తప్పిదాలు జరగకుండా జాగ్రత్త తీసుకుంటారని ఉద్దేశ్యమేనని అన్నారు. అరైవ్ ఆలైవ్ కార్యక్రమాన్ని ప్రతి ఇంటికి ప్రతి వ్యక్తికి చేరవేసి ప్రమాద రహిత జిల్లాగా నిర్మించేందుకు సమావేశానికి వచ్చిన అందరూ కట్టుబడి ఉండాలని స్పష్టంగా స్పష్టం చేశారు.ప్రమాదాన్ని చూసిన వెంటనే సహాయం చేసే వారికి ప్రభుత్వం రహవీర్ గా గుర్తించి నగదుతో ప్రోత్సాహిస్తుందని, పోలీసులు గౌరవం అందిస్తున్నారని ఈ సందర్భంగా తెలిపారు.రోడ్డు ప్రమాదాల జరగకుండా వేగం నియంత్రణ సూచిక బోర్డులను పోలీస్ కమిషనర్ స్వయంగా ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఏసిపి తిరుపతిరెడ్డి ఎస్ఐ సంతోష్ పాల్గొన్నారు.

# గుండాల, ఆళ్లపల్లిలో రెచ్చిపోతున్న కల్తీ మద్యం మాఫియా..

### పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న బెల్ట్ షాపులు..

### పర్యవేక్షణ లేని ఎక్సైజ్, పోలీస్ శాఖ అధికారులు.

అక్షర కలం/ పినపాక.



గుండాల, ఆళ్లపల్లి మండలాల కేంద్రంగా కల్తీ మద్యం ఏరులై పారుతోంది.గ్రామంలో తెల్లవారితే చాలు మందుబాబులు వీరంగం, షాపులు తెరకు ముందే బెల్ట్ షాపుల మధ్య చదరంగం ముఖ్యంగా చెప్పాలంటే గుండాల ఆళ్లపల్లి మండల కేంద్రంలో భారీగా బెల్ట్ షాపులు,కిరాణా దుకాణాల పేరుతో అక్రమంగా మద్యం విక్రయాలు బహిరంగంగా సాగుతున్నాయి. మరింత ఆందోళనకర విషయం ఏమిటంటే,ఈ మద్యంలో కల్తీ జరుగుతున్నట్టు స్పష్టమైన సమాచారం ఉన్నప్పటికీ సంబంధిత శాఖలు నిశ్శబ్దంగా ఉండటం ప్రజల్లో తీవ్ర ఆగ్రహాన్ని రేకెత్తిస్తోంది. పోలీస్ స్టేషన్ లకు అతి సమీపంలోనే ఈ అక్రమ కార్యకలాపాలు నిర్భయంగా కొనసాగుతున్నాయి. పోలీసుల కళ్లముందే జరుగుతున్న ఈ దందా పై చర్యలు తీసుకోక పోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది.స్థానికులు చెబుతున్న ప్రకారం,నెలవారీగా "తాళాలు" ముట్టే వ్యవస్థ బలపడటంతో ఈ మాఫియా మరింత దుస్సాహసానికి దిగుతోంది. ఎక్సైజ్ శాఖ,రెవెన్యూ శాఖల నిర్లక్ష్యం కూడా ప్రశ్నార్థకంగా మారింది. ఎన్నోసార్లు ప్రజలు ఫిర్యాదులు చేసినా స్పందన శూన్యం.కల్తీ మద్యం వల్ల ప్రజల ప్రాణాలకు ముప్పు ఉన్నా అధికారులు కనీస జాగ్రత్తలు తీసుకోకపోవడం బాధాకరం. ప్రభుత్వం తరచూ బెల్ట్ షాపులపై చర్యలు తీసుకుంటామని, ప్రత్యేక నిఘా పెడతామని ప్రకటిస్తున్నా, గుండాల ఆలపల్లి లో మాత్రం అవి కాగితాలకే పరిమితమ య్యాయి. ప్రజల ఆరోగ్యాన్ని పణంగా పెట్టి భారీగా వసూళ్లు చేస్తూ ఈ మాఫియా దండయాత్ర సాగిస్తుండగా,బాధ్యత గల అధికారులు ఎందుకు మౌనం పాటిస్తున్నారు? ఈ నిర్లక్ష్యం వెనుక ఉన్న అసలు కారణాలు ఏమిటి? ప్రజల ప్రాణాలకు విలువ లేదా? ఇప్పటికైనా ఉన్నతాధికారులు మేల్కొని కల్తీ మద్యం మాఫియాపై కఠిన చర్యలు తీసుకోవాలి.లేకపోతే ఈ నిర్లక్ష్యం మరిన్ని ప్రాణనష్టాలకు దారితీసే ప్రమాదం ఉందని ప్రజలు హెచ్చరిస్తున్నారు.ఇది ఇలాగే కొనసాగితే భవిష్యత్తు లో ఎక్సైజ్, సిండికేట్ వద్ద ఆందోళన చేపడతామని బాధితులు తెలిపారు.

## ఎర్రగుట్ట శ్రీశ్రీశ్రీ రామాలయంలో మంగళవారం పందిరి దించే కార్యక్రమం

(అక్షర కలం, నారాయణపేట జిల్లా, రిపోర్టర్ మార్చ్,31)

ఎర్రగుట్ట శ్రీశ్రీశ్రీ రామాలయంలో, మంగళవారం, ఉదయం,పందిరి దించే కార్యక్రమంలో, గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామస్తులు, యువకులు, ఆలయం



కమిటీ సభ్యులు, లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అన్నా దానం చేయండం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ, ప్రజలు, పెద్దలు, స్త్రీలు, యువకులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955